PEOPLES DAIRY
RNI NO: TEL/TEL/2009/28544
# పీపుల్స్ డైరీ
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

WANTED
రిపోర్టర్స్ కావలెను
తెలుగు రాష్ట్రాల్లో పీపుల్స్‌డైరీ దినపత్రికలో పనిచేయుటకు మండలాలు, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావలెను.
తెలుగు భాషపై పట్టు ఉండి రాజకీయ, సామాజిక అంశాలపై రాయగల నేర్పు కలిగిన అభ్యర్థులు క్రింది నెంబర్‌లలో సంప్రదించండి.
Cell : 9493019044, 9618509859

సంపుటి : 15 సంచిక : 244 | Vol : 15 Issue : 244 | Editor : KONDAPARTHI KIRAN CELL : 9493019044 | కరీంనగర్, శనివారం 7 ఫిబ్రవరి 2026 Karimnagar, Saturday 7 February 2026 | TELANGANA & ANDHRA PRADESH | పేజీలు : 08 వెల రూ : 4-00 | Pages : 08 Price : 4-00

# కమలం.. కంకణం

- మెజార్టీ మునిసిపాలిటీలు దక్కించుకోవడమే లక్ష్యం
- రాష్ట్రంలో వరుస ఓటములతో గుణపాఠం...
- ఎలాగైనా గెలవాలనే ఎత్తుగడలు
- జాతీయ స్థాయి నేతల మోహరింపు
- అస్త్రాలను సిద్ధం చేసుకున్న బీజేపీ

పీపుల్స్‌డైరీ–పొలిటికల్ బ్యూరో : తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై భారతీయ జనతా పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. పురపోరులో కమలనాథులు కదనరంగంలోకి దూకారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలిచేందుకు కమలం పార్టీ కసరత్తు చేస్తోంది. ఢిల్లీ నేతలను మోహరించి.. గల్లీల్లో జెండా పాతేందుకు వ్యూహాన్ని రచిస్తున్నారు. 60 శాతానికి పైగా మున్సిపాలిటీలు తమవే అంటోంది కమలం పార్టీ. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను సైతం విడుదల చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను రాజకీయంగా కీలకంగా భావిస్తున్న భారతీయ జనతా పార్టీ, ఈ ఎన్నికల ద్వారా ప్రజల్లో తన బలాన్ని చాటాలని వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. ఎన్నికల మేనేజ్‌మెంట్‌లో తనదైన ముద్ర వేసేందుకు బీజేపీ జాతీయ నాయకత్వం ఇప్పటికే ప్రత్యేక బృందాలను రంగంలోకి దించింది. మున్సిపల్ ఎన్నికల ఇన్‌ఛార్జ్, మహారాష్ట్ర మంత్రి ఆశిష్ షెలార్‌తో పాటు కో-ఇన్ ఛార్జులు అశోక్ పర్నామి, రేఖాశర్మ ఇప్పటికే రాష్ట్రంలో మకాం వేశారు. క్షేత్రస్థాయిలో అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచార వ్యూహాల వరకు అన్నీ తానై చూస్తున్నారు షెలార్.

గతంలో జీహెచ్ఎంసీ

(మిగతా 2లో...)




# భూ సేకరణకు కొత్త మార్గం!

- నిర్వాసితులకు నష్టం కలుగదిక...
- అటు ప్రభుత్వానికి, ఇటు రైతులకు మధ్యేమార్గం
- "ల్యాండ్‌పూలింగ్" అమలుకు సర్కార్ ఆలోచన?
- ఇప్పటికే పలు రాష్ట్రాల్లో విజయవంతం
- తెలంగాణలో కూడా అమలుకు యోచన

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : రహదారి విస్తరణ, కొత్త ప్రాజెక్టులు, నూతన పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ అనివార్యం. పరిశ్రమల ఏర్పాటుకు, రోడ్ల విస్తరణకు భూములు తీసుకున్నప్పుడు ఇచ్చే పరిహారం మార్కెట్ ధరతో పోలిస్తే తక్కువగా ఉంటుంది. అంతే కాకుండా.. అనతి కాలంలోనే ఆ ప్రాంతంలో భూముల విలువ మరింతగా పెరుగుతుంది. దీంతో రెండు విధాలా నష్టపోతామనేది నిర్వాసితుల భయం. అందుకే తమ భూమిని ఇచ్చేది లేదంటూ.. రైతులు ఆందోళనలు చేస్తుంటారు. కొందరైతే భూసేకరణను అడ్డుకోవడానికి కోర్టులను సైతం ఆశ్రయిస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి భూసేకరణ కష్టంగా మారడంతో పాటు అభివృద్ధి సైతం కుంటుపడుతోంది.

ఈ సమస్యకు పరిష్కారంగా తెలంగాణ సర్కార్ ల్యాండ్ పూలింగ్ విధానాన్ని అమలు చేయాలని భావిస్తోంది. ఈ విధానంలో ప్రభుత్వం ఓ ప్రాజెక్ట్ ఏర్పాటుకు అవసరమైన భూమి కంటే ఎక్కువ మొత్తంలో భూమిని తీసుకుంటుంది. కొంత భూమిని ఉద్దేశించిన అవసరాలకు వాడుకొని, మిగతా ల్యాండ్‌ను డెవలప్ చేసి భూమిని ఇచ్చిన రైతులకు

(మిగతా 2లో...)

# 2 శాతం పన్ను ఎత్తివేత?

## రాష్ట్రంలో రెండో వాహనం కొనుగోలు దారులకు గుడ్‌న్యూస్

- సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్‌సిగ్నల్..!
- త్వరలో ఉత్తర్వులు



పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణ ప్రజలకు శుభవార్త.. రెండో వాహనం కొనుగోలు చేసేవారికి ఊరట దక్కనుంది. రాష్ట్రంలో ప్రజలు రెండో వాహనం కొనుగోలు చేసేవారికి 2% అదనపు లైఫ్‌ట్యాక్స్ నుంచి త్వరలోనే రిలీఫ్ ఇవ్వనుంది. ఈ మేరకు రవాణాశాఖ 2శాతం పన్ను ఎత్తివేతపై ప్రతిపాదన చేయగా.. సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది అంటున్నారు. తెలంగాణలో ప్రతి ఏటా 7 లక్షల వరకు కొత్త బైకులు.. అలాగే కార్లు 2.57 లక్షల వరకు కొనుగోళ్లు ఉంటున్నాయి. వీటిలో రెండోసారి 1.91 లక్షల వరకు కొనుగోలు చేస్తున్నారు. ఇలా రెండో వాహనం కొనుగోలు చేసేవారు అదనంగా లైఫ్‌ట్యాక్స్ చెల్లిస్తున్నారు. రెండో వాహనం కొనుగోలు చేసేవారు 2శాతం లైఫ్ ట్యాక్స్ కడుతున్నారు. ఉదాహరణకు ఎవరైనా రూ.1.20 లక్షల

(మిగతా 2లో...)

# పబ్లిసిటీ కోసం కోర్టులను వేదికగా వాడుకోవద్దు

- జనం మీ పార్టీని తిరస్కరించారు..
- ఆ విషయం మరిచిపోవద్దు..
- ప్రశాంత్ కిశోర్‌కు సుప్రీం చివాట్లు



పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ : మాజీ రాజకీయ వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ కు దేశ అత్యున్నత న్యాయస్థానంలో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన పిటీసన్ విచారణ సందర్భంగా చేదు అనుభవాన్ని చవి చూశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు తనను తిరస్కరించారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని న్యాయమూర్తులు హితబోధ చేశారు. అయినా తన ప్రాచుర్యం కోసం సుప్రీంకోర్టు వంటి న్యాయవేదికలను వాడుకోవాలనుకోవడం సరికాదని అన్నారు.

గత ఏడాది బీహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలను సవాల్ చేస్తూ ప్రశాంత్ కిషోర్ సారథ్యంలోని జన్ సురాజ్ పార్టీ ఈ పిటీషన్ ను దాఖలు చేసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సజావుగా వెలువడలేదని, పోలింగ్ ప్రక్రియ చట్టబద్ధంగా జరగలేదని ప్రశాంత్ కిశోర్ ఈ పిటీషన్ లో పొందుపరిచారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాక అప్పటి ప్రభుత్వం ఓటర్లను ఆకట్టుకోవడానికి ముఖ్యమంత్రి మహిళా

(మిగతా 2లో...)



# మూడు వారాల గడువు

- ఇక ఇదే లాస్ట్ ఛాన్స్..
- తెలంగాణ ఎమ్మెల్యే ఫిరాయింపుల వ్యవహారం..
- తేల్చకుంటే కోర్టు ధిక్కరణగా పరిగణిస్తాం
- స్పీకర్‌ను ఉద్దేశించి సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణలో సంచలనం రేపుతున్న ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశం సుప్రీంకోర్టు లో మరోసారి విచారణకు వచ్చింది. ఈ వ్యవహారంలో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని గత విచారణలోనే సుప్రీంకోర్టు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేయగా.. దానిపై శుక్రవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేల పార్టీ మార్పుకు సంబంధించి స్పీకర్ తీసుకున్న నిర్ణయాలను.. తెలంగాణ ప్రభుత్వం తరఫున వాదనలు వినిపిస్తున్న అభిషేక్ మను సింఘ్వీ సుప్రీంకోర్టుకు వివరించారు. ఇక ఈ వ్యవహారంలో వాదనలు విన్న జస్టిస్ అగస్టీన్ జార్జ్, జస్టిస్ సంజయ్ కరోల్ నేతృత్వంలోని

(మిగతా 2లో...)

# 'పీపుల్స్‌డైరీ'కి బెదిరింపులు



- దొంగే దొంగ దొంగ అన్నట్టు వ్యవహరిస్తున్న కబ్జాదారు
- నకిలీ పత్రాలతో స్థలాలు అమ్మేసి సామాన్యులను మోసం చేసిన ఘనుడు
- ఏకంగా సర్వే నంబర్ మార్చి ఎకరాల కొద్దీ అమ్మకాలు
- పట్టా దారులకు ఎగనామం పెట్టి బెదిరింపులు
- ఇదేంటని ప్రశ్నించిన వారికి న్యాయస్థానం నుండి నోటీసులు
- అక్రమాలు బయట పెడితే బెదిరింపులకు పాల్పడుతున్న సామి
- అధికారులతో కుమ్మక్కై నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్‌లు?
- కథనం ప్రచురించినందుకు అనుచరులతో బెదిరింపులు
- 'పీపుల్స్‌డైరీ' కార్యాలయానికి క్యూ కడుతున్న సముద్రాల భూ బాధితులు

స్వామి కార్యం.. 'స్వాహా' కార్యం..

2వ పేజీలో..

# ‘పీపుల్స్‌డైరీ’కి బెదిరింపులు

**పీపుల్స్‌డైరీ ప్రతినిధి, వరంగల్**



తాళ్ళ పద్మావతి కళాశాల ప్రాంతంలో సర్వే నంబర్ 270, 271, 272 స్థల వివాదంపై ‘పీపుల్స్‌డైరీ’ పత్రికలో వరుసగా వార్తా కథనాలు ప్రచురించినందుకు సదరు కబ్జాదారుడు ఏకంగా అనుచరులతో బెదిరింపులకు పాల్పడుతున్నారు. నాపైనే వార్త రాస్తారా అంటూ చిందులేస్తూ పత్రికపై, జర్నలిస్టులపై కేసులు పెడతా అంటూ రాయలేని భాషలో మాటలు అంటూ పత్రికా ప్రతినిధిపై విరుచుకు పడుతున్నాడు. దొంగే దొంగ దొంగ అన్నట్టు నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ లు చేయిస్తూ అమ్మకాలు జరుపుతూ కోట్లల్లో కూడగట్టిన మహా ఘనుడు ‘సముద్రం’లో తిమింగిలంలా అంతా నాదే అన్నట్టు వ్యవహరిస్తూ బెదిరింపులకు దిగుతుండడం చర్చనీయాంశంగా మారింది. సామాన్యుల పొట్ట గొడుతున్న ఈ సముద్ర తిమింగలం పూర్తి ఆధారాలతో వార్త కథనం ప్రచురితం అయితే దుర్భాషలాడుతూ పత్రికా లోకాన్ని కించ పరిచే మాటలతో వారి అనుచరులతో బరితెగింపు చర్యలకు దిగుతున్నాడు. బెదిరింపులతో భయభ్రాంతులకు గురి చేసి మళ్లీ కథనాలు రాయకుండా చూస్తున్నట్టు స్పష్టమవుతోంది. ‘సముద్రం’పై కథనాలు ప్రచురించడంతో ‘పీపుల్స్ డైరీ’ కార్యాలయానికి సముద్రాల బాధితులు క్యూ కడుతున్నారు. బాధితుల వివరాలు సేకరించి పూర్తి ఆధారాలతో మరిన్ని కథనాలు ప్రచురించడానికి ‘పీపుల్స్‌డైరీ’ సిద్ధంగా ఉంది. అక్రమార్కుడి తాటాకు చప్పుళ్ళకు భయపడే పరిస్థితిలో ‘పీపుల్స్‌డైరీ’ యాజమాన్యం లేదన్న విషయాన్ని సదరు వ్యక్తి గ్రహించాలి. రాబోయే సంచికల్లో పూర్తి ఆధారాలతో కబ్జాలకు పాల్పడుతున్న అక్రమార్కుడిపై మరిన్ని కథనాలు వెలువరించేందుకు పత్రిక సిద్ధంగా ఉంది. బాధితుల వద్ద నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలతో ఎక్కడెక్కడ అక్రమాలకు తెరలేపాడో, బెదిరింపులకు పాల్పడుతూ అతి తక్కువ ధరలకు కొనుగోలు చేశారో పూర్తి కథనాలు వెలువరించి బాధితులకు న్యాయం జరిగే దిశగా ‘పీపుల్స్ డైరీ’ ముందుకు సాగుతుంది. ఇప్పటికే అతడిపై వచ్చిన కథనాలకు ప్రజా సంఘాలు, పార్టీలు, కుల సంఘాలు సైతం ‘పీపుల్స్ డైరీ’ యాజమాన్యానికి, విలేకరులకు అండగా ఉంటూ భూకబ్జాలు, అక్రమార్జనపై మరిన్ని లోతైన కథనాలు అందించాలని సూచిస్తుండగా, ప్రజాక్షేత్రంలో అక్రమార్కులను దోషులుగా నిలబెడుతామని ‘పీపుల్స్ డైరీ’ హెచ్చరిస్తుంది

**‘పీపుల్స్‌డైరీ’ ప్రతినిధికి సముద్రాల బాధితుల ఫోన్**

గత రెండు రోజులుగా వరుస కథనాలతో సముద్రాలపై వస్తున్న కథనాలకు ‘పీపుల్స్ డైరీ’ వరంగల్ ప్రతినిధి కి సముద్రాల బాధితులు ఫోన్ చేసి వారి బాధలు వెలిబ్బుతున్నారు. సామాన్యులను బెదిరిస్తూ అక్రమంగా తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన రోడ్లు ఆక్రమించి పట్టా భూముల్లో మిగులు స్థలాలను కబ్జాలు చేసి అనుచరులతో అక్రమాలకు పాల్పడుతున్నాడని బాధితులు చెబుతున్నారు. బాధితుల తరపున న్యాయం జరిగే వరకు పీపుల్స్ డైరీ ముందుకు వెళ తుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఇలాంటి అక్రమార్కులపై ప్రభుత్వ పరంగా, చట్టపరంగా శిక్షపడే వరకు తగ్గేదేలే అంటూ పీపుల్స్‌డైరీ ఉద్ఘాటించింది.

- దొంగే దొంగ దొంగ అన్నట్టు వ్యవహరిస్తున్న కబ్జాదారు
- నకిలీ పత్రాలతో స్థలాలు అమ్మేసి సామాన్యులను మోసం చేసిన ఘనుడు
- ఏకంగా సర్వే నంబర్ మార్చి ఎకరాల కొద్దీ అమ్మకాలు
- పట్టా దారులకు ఎగనామం పెట్టి బెదిరింపులు
- ఇదేంటని ప్రశ్నించిన వారికి న్యాయస్థానం నుండి నోటీసులు
- అక్రమాలు బయట పెడితే బెదిరింపులకు పాల్పడుతున్న సామి
- అధికారులతో కుమ్మక్కై నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్‌లు?
- కథనం ప్రచురించినందుకు అనుచరులతో బెదిరింపులు
- ‘పీపుల్స్‌డైరీ’ కార్యాలయానికి క్యూ కడుతున్న సముద్రాల భూ బాధితులు

## సర్వేనంబర్ 270/ఏ ని 270 గా మార్చిన ఘనుడు


**పూర్తి వివరాలు... వచ్చేసంచికలో**

# కమలం కంకణం...

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌గా పనిచేసిన షెలార్.. రాష్ట్ర నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. కేవలం ప్రచారానికే పరిమితం కాకుండా.. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడమే లక్ష్యంగా బీజేపీ అస్త్రాలను సిద్ధం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందంటూ ఇప్పటికే ఛార్జ్ షీట్ విడుదల చేసింది. కేంద్రం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులతోనే పట్టణాల్లో అభివృద్ధి సాధ్యమవుతోందని, రాష్ట్ర ప్రభుత్వం నిధులను పక్కదారి పట్టిస్తోందని కమలనాథులు అంటున్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు కీలక హామీలతో మేనిఫెస్టోను విడుదల చేశారు. ప్రధాన అంశాల్లో కోతులు, కుక్కల బెడద నివారణను చేర్చారు. అలాగే మునిసిపాటీల్లో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు హామీలు ఇస్తున్నారు. తొలిసారి తెలంగాణలో అన్ని మున్సిపల్ వార్డుల్లో పోటీ చేస్తున్న బీజేపీ.. మెజారిటీ స్థానాల్లో కాషాయ జెండా ఎగురవేయాలని పార్టీ పట్టుదలతో ఉంది. 60 శాతానికి పైగా మున్సిపాలిటీలు, కనీసం 5 కార్పొరేషన్లను దక్కించుకోవాలని టార్గెట్ పెట్టుకుంది. ఇందుకోసం స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కష్టపడుతున్నారు. బీజేపీ యువ మోర్చాకు ఈ ఎన్నికల్లో ప్రత్యేక టాస్క్ ఇచ్చినట్టు తెలుస్తోంది. జెన్-జీ టార్గెట్‌గా ప్రచారంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ఎలాగైనా మునిపాలిటీ ఎన్నికల్తో సత్తా చాటి తమ బలాన్ని నిరూపించుకోవడంతో పాటు బండి సంజయ్ రాష్ట్ర చీఫ్‌గా ఉన్నప్పటికీ ఊపు కోసం ప్రయత్నిస్తున్నట్టు అవగతమవుతోంది.





# భూసేకరణకు కొత్త మార్గం!

(మొదటి పేజీ తరువాయి)

తిరిగి ఇచ్చేయనుంది. దీని వల్ల ప్రాజెక్టుల కోసం భూములు ఇచ్చిన వారికి అభివృద్ధి ఫలాలు దక్కుతాయి. గతంలో కోల్పోయిన భూమి కంటే.. ప్రభుత్వం ఇచ్చే ల్యాండ్ చిన్నదే అయినప్పటికీ, విలువ పరంగా ఎక్కువ ఉంటుంది. కాబట్టి భూమిని ఇవ్వడానికి రైతులు ధైర్యంగా ముందుకొస్తారు.

ఉదాహరణకు రోడ్డు నిర్మాణంలో ఓ రైతు రెండెకరాల పొలాన్ని కోల్పోయాడనుకుంటే.. ప్రభుత్వం అతడికి ఆ ప్రాంతంలోనే డెవలప్ చేసిన స్థలం ఇస్తుంది. రైతు రెండు ఎకరాలు ఇస్తే.. ప్రభుత్వం ఇచ్చే భూమి అందులో 40-50 శాతం వరకు ఉంటుంది. అయితే ఇది డెవలప్ చేసిన భూమి కావడంతో మంచి ధర లభిస్తుంది.

పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ఇప్పటికే ఈ విధానంలోనే భూములను తీసుకుంటున్నాయి. అక్కడి ప్రజలు భూములు ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయడం లేదు. ఈ రాష్ట్రాల్లో ల్యాండ్ పూలింగ్ అమలు చేస్తున్న తీరును పరిశీలించి.. మన అవసరాలకు తగ్గట్టు ఏమైనా మార్పులు చేయడంతోపాటు.. ప్రజలకు మరింత మేలు చేసేలా తెలంగాణలో ల్యాండ్ పూలింగ్ ఏరియా డెవలప్మెంట్ డ్రాఫ్ట్‌ను రూపొందిస్తున్నారు.

తెలంగాణలోనూ గత ప్రభుత్వం 2017లోనే ఈ తరహా ప్రయత్నాలు చేసింది. తెలంగాణ భూసమీకరణ పథకాన్ని తీసుకొచ్చింది. జీవో నంబర్ 121 ద్వారా కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఉప్పల్ భగాయత్, ప్రతాప సింగారం లాంటి హెచ్ఎండీఏ ప్రాంతాల్లో ఈ ల్యాండ్ పూలింగ్ విధానంలోనే భూములను డెవలప్ చేశారు. అయితే నిబంధనల కారణంగా ఈ పథకం ఆదరణ పొందలేకపోయింది.

ల్యాండ్ పూలింగ్ ఏరియా డెవలప్‌మెంట్ ముసాయిదాకు సంబంధించిన నిబంధనల రూపకల్పన కోసం హెచ్ఎండీఏ ఓ కన్సల్టెన్సీకి బాధ్యతలు అప్పగించింది. ముందుగా హెచ్ఎండీఏ పరిధిలో ల్యాండ్ పూలింగ్ విధానాన్ని అమలు పరిచి.. తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది.

# 2 శాతం పన్ను ఎత్తివేత?



(మొదటి పేజీ తరువాయి)

విలువైన బైక్ కొనుగోలు (రెండో వాహనం) చేస్తే అదనంగా 2% లైఫ్‌ట్యాక్స్ కింద రూ.2,400 కడుతున్నారు. ఇలా చూస్తే తెలంగాణ రవాణాశాఖకు ప్రతి ఏటా రూ.80 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు ఆదాయం వస్తోంది. అయితే ప్రభుత్వం అదనంగా ఉన్న 2శాతం లైఫ్ ట్యాక్స్‌ను రద్దుకు నిర్ణయం తీసుకుంది.. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రజలపై భారం తగ్గుతుంది అంటున్నారు. అయితే ఈ 2శాతం లైఫ్‌ట్యాక్స్ రద్దుకు సంబంధించి అధికారికంగా ఉత్తర్వులు రావాల్సి ఉంది.

తెలంగాణ ప్రభుత్వం కాలుష్య నియంత్రణలో భాగంగా రెండో వాహనం కొనుగోళ్ల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. వాహనాల కొనుగోళ్లు తగ్గించేందుకు రెండో వాహనానికి అదనంగా లైఫ్‌ట్యాక్స్‌ను తీసుకొచ్చింది. ఈ క్రమంలో ప్రజలు కూడా ఈ లైఫ్‌ట్యాక్స్ కట్టకుండా ఉండేదుకు వారి కుటుంబసభ్యుల్లోని మహిళల పేరుపై వాహనాలను రిజిస్ట్రేషన్ చేయిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇలా చేయడం వల్ల ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అలాగే తెలంగాణ ప్రభుత్వం జాతీయస్థాయి డిజిటల్ ప్లాట్‌ఫామ్ వాహన్‌లో చేరాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే.

అయితే వాహన్‌లో అదనపు లైఫ్‌ట్యాక్స్ ఆప్షన్ కూడా లేదు.. వాహనం కొనుగోలు చేసేవారి పేరుతో గతంలో వాహనం ఉందా అనే వివరాలు వెతకడం ఇబ్బంది. వీటిని అరికట్టాలంటే స్పెషల్‌గా సాఫ్ట్‌వేర్ తయారు చేయించాలి. వ్యయప్రయాసతో పాటుగా ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకుని రవాణాశాఖ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రతిపాదనలు పంపారు. రెండో వాహనానికి అదనపు పన్ను కూడా లేదని వివరించారట. ఈ క్రమంలో అదనంగా చెల్లిస్తున్న 2శాతం లైఫ్‌ట్యాక్స్‌ను రద్దు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. త్వరలోనే ఉత్తర్వులు వస్తాయంటున్నారు.. అదే జరిగితే వాహనాలు కొనుగోలు చేసేవారికి భారీ ఊరట దక్కినట్లే అంటున్నారు.

# మూడు వారాల గడువు

(మొదటి పేజీ తరువాయి)



సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం ముందు అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హతపై దాఖలైన పిటిషన్లను స్పీకర్ ప్రసాద్ కుమార్.. ఇప్పటికే విచారణ చేస్తున్నట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటివరకు పార్టీ మారినట్లు పేర్కొన్న 10 మంది ఎమ్మెల్యేల్లో 8 మందికి సంబంధించి స్పీకర్ క్లీన్‌చీట్ ఇచ్చినట్లు వెల్లడించారు. అయితే ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రభుత్వానికి మరింత సమయం పడుతుందని అందుకే మార్చి నెల మధ్య నాటికి సమయం ఇవ్వాలని ఈ సందర్భంగా అభిషేక్ మను సింఘ్వీ సుప్రీంకోర్టు ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు.

అయితే మరోసారి గడువు ఇవ్వాలని కోరడం పట్ల.. బీఆర్ఎస్ పార్టీ తరఫున వాదనలు వినిపిస్తున్న లాయర్ మోహిత్‌రావు.. మిగిలిన ఇద్దరు ఎమ్మెల్యేల విషయంలోనే స్పష్టంగా ఆధారాలు ఉన్నాయని కోర్టుకు విన్నవించారు. ఆ ఇద్దరు ఎమ్మెల్యేలను స్పీకర్ విచారణ జరపడానికి ఇంకా ఏమీ లేదని పేర్కొన్నారు. ఆ ఇద్దరిలో ఒక ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచి.. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేసినట్లు తెలిపారు. మొదట 4 వారాల్లో విచారణ పూర్తి చేస్తామని చెప్పి.. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల పేరుతో మరోసారి సాకులు వెతుకుతున్నారని కోర్టుకు తెలిపారు.

మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కుమార్తె కాంగ్రెస్ పార్టీ ఎంపీగా పోటీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేశారని తెలిపారు. కానీ ఇప్పుడు మాత్రం ఆ ఎమ్మెల్యేలు అందరూ తాము ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని.. కాంగ్రెస్ పార్టీలో చేరలేదని చెబుతున్నారని కోర్టుకు తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం ద్విసభ్య ధర్మాసనం.. ఈ కేసు తదుపరి విచారణను 3 వారాలకు వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. ఆ గడువులోగా స్పీకర్ తన నిర్ణయాన్ని వెల్లడించకపోతే.. దాన్ని కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి వస్తుందని ధర్మాసనం పేర్కొంది. ఇరువురి వాదనలు విన్న ధర్మాసనం మూడు వారాల సమయం మాత్రమే ఇస్తూ విచారణను వాయిదా వేసింది. గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ పాటిస్తారని ఆశిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. మూడు వారాల తర్వాత మళ్లీ విచారణ చేపడతామని పేర్కొంది. స్పీకర్ పాటించని పక్షంలో అప్పుడే ధిక్కరణ చర్యలపై ఆలోచిస్తామని వెల్లడించింది.

# పబ్లిసిటీ కోసం కోర్టులను వేదికగా వాడుకోవద్దు

(మొదటి పేజీ తరువాయి)



రోజ్‌గార్ యోజన ద్వారా మహిళా లబ్ధిదారులకు రూ. 10,000 బదిలీ చేసిందని అన్నారు. దీన్ని ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనగా అభివర్ణించారు.

ఈ పిటీషన్ ను విచారించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చి ధర్మాసనం వద్దకు పిటీషన్ కు విచారణకు రాగానే న్యాయమూర్తులు కీలక వ్యాఖ్యలు చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను రద్దు చేసి, కొత్తగా పోలింగ్ నిర్వహించాలనే అభ్యర్థనను తోసిపుచ్చారు.

“మీ పార్టీకి ఎన్ని ఓట్లు వచ్చాయి? ప్రజలు మిమ్మల్ని తిరస్కరించిన తర్వాత, ప్రజల్లో మళ్లీ తమ ప్రాచుర్యాన్ని పెంచుకోవడానికి న్యాయ వేదికను ఉపయోగించుకుంటున్నారు” అని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ఘాటు వ్యాఖ్యానించారు. ఒక పార్టీ అభ్యర్థన మేరకు మొత్తం రాష్ట్రానికి విస్తృత ఉత్తర్వులను ఇవ్వలేమని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్ర స్థాయి వివాదం కావడం వల్ల పాట్నా హైకోర్టును ఆశ్రయించాలని ప్రశాంత్ కిశోర్ కు సూచించారు. గత ఏడాది 243 స్థానాల బీహార్ అసెంబ్లీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ 202 స్థానాలు గెలిచి అధికారం చేపట్టింది. ఇండియా కూటమి 35 సీట్లు సాధించింది. జన సురాజ్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది, దాని అభ్యర్థులందరూ డిపాజిట్‌ను కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ అభ్యర్థులను నిలబెట్టినప్పటికీ.. ప్రశాంత్ కిశోర్ మాత్రం పోటీ చేయలేదు.

# స్నేహితుడికి పరామర్శ

**పీపుల్స్‌డైరీ-కమలాపూర్:** స్నేహితుడి కుటుంబానికి మిత్రులు అండగా నిలిచారు. మండలంలోని గూడూరు గ్రామంలోని కొండపాక వెంకటనారాయణ తల్లి వసంత ఇటీవల అకాల మరణం చెందారు. దీంతో వెంకటనారాయణను టెన్త్(1997-98) బ్యాచ్ మిత్రులు శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. వెంకటనారాయణ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాధితుడి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో శ్రీనివాస్ యాదవ్ భాషబోయిన, పిల్లల వినయ్, కుక్కల తిరుపతి, నేరెళ్ల నిరంజన్, నరిగె రాజు, శ్రీరాముల వెంకటేశ్, నద్దునూరి కుమార్, భాషబోయిన కుమార్, లోకిని రమేశ్, ఆవునూరి రమేశ్, ఉప్పుల తిరుపతి, గుడికందుల రాజు, లోకిని రమేశ్, నరిగె రవి, భాషబోయిన దేవేందర్ ఇతర మిత్రులు ఉన్నారు.



# ముహూర్తాలు చూస్తున్నాం... 3 నెలల్లో కొత్త పార్టీ.. : కవిత ఆసక్తికర వ్యాఖ్యలు

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత .. తాను సొంతంగా పార్టీ ఏర్పాటు చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా చిట్‌చాట్‌లో కవిత కొన్ని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా పలు విషాలు వెల్లడించారు. కొత్త పార్టీ ఏర్పాటు చేసేందుకు కొన్ని ముహుర్తాలు చేస్తున్నామని.. 3 నెలల్లో పార్టీ ఏర్పాటు ప్రక్రియ పూర్తి అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాజకీయాల్లో విమర్శలు హద్దు దాటి తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయని కవిత పేర్కొన్నారు. జాతిని, నేతలను అవమానించేలా చేసే వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కావని తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ చరిత్రలో కేసీఆర్‌కు అంటూ ఒక పుస్తకమే ఉంటుందని.. అది చెరిపేస్తే చెరిగిపోయేది కాదని కవిత తెలిపారు. రాజకీయంగా కేసీఆర్‌ను ఎదుర్కొనే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదని మండిపడ్డారు. ఇక ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు ప్రతీ సంవత్సరం రూ.20 వేల కోట్లను కేటాయిస్తామని చెప్పిందని అంతేకాకుండా బీసీ సబ్‌ప్లాన్‌ను చట్టబద్ధం చేస్తామని హామీలు ఇచ్చిందని కవిత గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి సర్కార్ పెట్టిన గత రెండు బడ్జెట్లలో బీసీలకు ఇచ్చిన హామీ పూర్తిగా అమలు కాలేదని తీవ్ర ఆరోపణలు చేశారు. చివరి బడ్జెట్‌లో బీసీ సంక్షేమ శాఖకు కేటాయింపులను పెంచినప్పటికీ.. బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం రూ.20 వేల కోట్ల హామీ ఇంకా నెరవేరలేదని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ లాగానే చట్టబద్ధంగా బీసీ సబ్ ప్లాన్‌ను మేధావులు, బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇక రాష్ట్రంలో పెను సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపైనా కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. అసలు ఫోన్ ట్యాపింగ్ చేయాలని ఆదేశాలు ఇచ్చిన పెద్ద చేపను వదిలేసి.. ఈ కేసులో చిన్న చేప అయిన ప్రణీత్ రావుపై సిట్ అధికారులు చర్యలు తీసుకున్నారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తు తర్వాత.. నిందితుడిగా ఉన్న డీఎస్పీ ప్రణీత్ రావును రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీఐగా డిమోట్ చేసినట్లు గుర్తు చేశారు. కానీ ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో చిన్న చేపలను పట్టుకుని.. పెద్ద చేపలను వదిలేస్తున్నారని మండిపడ్డారు. ఈ కేసును టీవీ సీరియల్‌లాగా సాగదీస్తున్నారని అన్నారు.

# రాయికోడ్ నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి సన్మానం



**సంగారెడ్డి ఫిబ్రవరి 06పీపుల్స్ డైరీ:** - రాయికోడ్ మండలం లో ఇటీవల మండల నూతన ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేశారు. నూతన కమిటీ అధ్యక్షులు నదరి రమేష్, ఉ పాధ్యక్షులు సాయిరాం శెట్కార్, ప్రధాన కార్యదర్శి శ్రీను తదితరులు రాయికోడ్ లోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ కార్యాలయం లో ఛైర్మెన్ సతీష్ కుమార్ (ప్రభాకర్ రావు )వైస్ ఛైర్మెన్ భీమన్న లు ప్రెస్ క్లబ్ నూతన నాయకులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు అక్షంతలు వేసి ఆశీర్వచనం చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్, నాయకులు బి. సంగమేశ్వర్ పాటిల్ తదితరులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి లో జర్నలిస్టు నాయకులు మరింత భాగస్వాములై తమ వృత్తిని కొనసాగించాలన్నారు. త్వరలో నిర్వహించే జాతర ఉత్సవాల వివరాలను వెల్లడించారు. ప్రెస్ క్లబ్ నాయకులు మాట్లాడుతూ ఆలయ కార్యక్రమాల కవరేజ్, ఆలయ అభివృద్ధి కి తమ సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఆలయ కమిటీ ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్, ధర్మకర్తల మండలి సభ్యులకు,నాయకులకు, అర్చకులకు, సిబ్బందికి నూతన ప్రెస్ క్లబ్ తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో ధర్మకర్తల మండలి సభ్యులు బసంతి, వీరయ్య స్వామి, నాయకులు, అర్చకులు, సిబ్బంది సంగమేశ్వర్ పాటిల్, డాక్టర్ వెంకటేశం, సంగన్న,ఇందూరి కృష్ణ,సందీప్ స్వామి, బస్వరాజ్ స్వామి, మఠం బస్వరాజ్ స్వామి తదితరులు ఉన్నారు.

# ఒక్క అవకాశం ఇస్తే ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భణపూర్ రాజు ముదిరాజ్**



**సంగారెడ్డి ఫిబ్రవరి 06 పీపుల్స్ డైరీ:** నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాణపూర్ రాజు ముదిరాజ్ శుక్రవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ వార్డు ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటూ ఆశీర్వాదం కోరారు. ఈ సందర్భంగా బాణపూర్ రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ఈ మున్సిపల్ ఎన్నికల లో బరిలో నిలుస్తున్నాను మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి ఒక్క అవకాశం ఇస్తే 9వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నాను అన్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానన్నారు. వార్డులోని ప్రతి సమస్య తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే బాధ్యతను స్వయంగా తీసుకుంటానని, ప్రజలకు ఎప్పుడూ ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పని చేస్తానని హామీ ఇస్తున్నాను అని అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఆశీర్వాదంతో మన వార్డును అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని పేర్కొన్నారు మీయొక్క అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. 9వ వార్డు ప్రచారంలో సుధాకర్ రెడ్డి ప్రతి ఇంటి గడపకు వెళ్లి బాణపూర్ రాజు ముదిరాజ్ ను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపంతా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల దేవారం అరెస్టును ఖండించండి

- **సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంతా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల దేవారం అరెస్టును ఖండించండి**




**నిజామాబాద్, ఫిబ్రవరి,06 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లా పర్యటన లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా నాయకులను పోలీసులు ఇంటి వద్దకు వచ్చి అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం సరి కాదని ఆర్మూర్ కుమార్ నారాయణ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ జిల్లా నాయకులు వీ. ముత్తన్న , సబ్ డివిజన్ కార్యదర్శి బి. కిషన్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాకు వస్తున్న సందర్భంగా ప్రజాపంథా నాయకులు ప్రజా సమస్యల రైతు సమస్యల పరిష్కారానికే పనిచేస్తున్న మాస్ లైన్ ప్రజాపంథా నాయకులను అరెస్ట్ చేయడాన్ని వారు ఖండించారు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను అమలు చేస్తానని ప్రలోబాలు పలికిన రేవంత్ ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ అక్రమ అరెస్టులు నిర్బంధాలు చేయడాన్ని వారు ఖండించారు. నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతులకు ఇవ్వాల్సిన రైతు బీమా , రైతు భరోసా , రైతు బంధు రైతులను నట్టేట ముంచే విధంగా ప్రయత్నం చేస్తున్నారని వారన్నారు. అదేవిధంగా విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను ఇప్పటికీ 5000 కోట్ల రూపాయలు పైచిలుకు పెండింగ్లో ఉన్నాయి నేటికీ విడుదల చేయకుండా విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధంగానే రేవంత్ రెడ్డి నిరంకుశ వ్యతిరేక విధానాన్ని వారు తీవ్రంగా మండిపడ్డారు. కావున రేవంత్ రెడ్డి నిజాంబాద్ జిల్లా పర్యటనలో భాగంగా రావడమే హామీలు ఇవ్వడమే వాటిని అమలు చేయకుండా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రైతు సమస్యలు పరిష్కారం చేయాలని లేనిపక్షంలో రైతులను , కార్మికులను , విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అదేవిధంగా అక్రమంగా అరెస్టు చేసిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద నాయకులను బి. దేవారం వారిని వెంటనే బేశరధిగా విడుదల చేయాలని ఇటువంటి అక్రమ అరెస్టు రాజకీయాలను మానుకోవాలని వారికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ ఏరియా అధ్యక్షుడు డి. నిఖిల్ , టి యు సి ఐ జిల్లా నాయకులు నజీర్ , ఏఐపీకేఎస్ ఏరియా నాయకులు ఏరియా నాయకులు వివేక్ వెంకట్ వినయ్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

- **తెలంగాణ కేంద్ర రాష్ట్ర ట్రేడ్ యూనియన్స్ పిలుపు**




**ఆర్మూర్ , ఫిబ్రవరి 06(పీపుల్స్ డైరీ):** ఆర్మూర్ మండల కేంద్రంలోని సిపిఐ (ఎం.ఎల్) ప్రజాపంథా పార్టీ కుమార్ నారాయణ భవన్ ముందు శుక్రవారం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టీ యు ఐ సి నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా కమిటీ ఆధ్వర్యంలో,, ఫిబ్రవరి- 12- 2026 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగింది,,ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,, యం.ముత్తన్న ఆర్.రమేష్ లు,, మాట్లాడుతూ,, కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 చట్టాలను, ఈరోజు మనల్ని పరిపాలిస్తున్న కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం.. వివిధ ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులు 44 చట్టాలను సాధించుకుంటే, నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం, గత ఆరు సంవత్సరాల క్రితం కరోనా టైంలో, పార్లమెంట్ సమావేశంలో 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చి,, ఆదాని, అంబానీల, కంపెనీలకు వివిధ ఫ్యాక్టరీల యజమానులకు, అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేస్తూ,, కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, ఫిబ్రవరి- 12 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో వివిధ పరిశ్రమలో పనిచేస్తున్న, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని,, సమ్మెను విజయవంతం చేయాలని,, పిలుపునిచ్చారు,,ఈ కార్యక్రమంలో, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టీయుసిఐ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త, జిల్లా ఉపాధ్యక్షులు,, వి.సత్యమ్మ , కే.రాజేశ్వర్, ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి, హనీస్, జిల్లా కోశాధికారి జి.అరవింద్, జిల్లా నాయకులు పి.రమ ఆర్.పుష్పలత, ఆర్మూర్ ఏరియా నాయకులు ఎండి. నజీర్, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాన్ని సందర్శించిన రాష్ట్ర సహహకార శాఖ ప్రభుత్వ అధికారులు

- **ముల్కనూర్ సహకార సంఘాన్ని సందర్శించిన రాష్ట్ర సహహకార శాఖ ప్రభుత్వ అధికారులు**



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 06 (పీపుల్స్ డైరీ) :** సహకార రంగంలో ఆదర్శంగా నిలుస్తున్నా ముల్కనూర్ కోఆపరేటివ్ రూరల్ మార్కెటింగ్ సొసైటీని తెలంగాణ రాష్ట్ర సహకార శాఖకు చెందిన 52 మంది నూతన అసిస్టెంట్ రిజిస్ట్రార్లు శుక్రవారం సందర్శించారు. హైదరాబాద్‌లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్మెంట్ ద్వారా 36 వారాల 'హయ్యర్ డిప్లొమా ఇన్ కోఆపరేటివ్ మేనేజ్మెంట్' శిక్షణ పొందుతున్న వీరు,క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా ఈ పర్యటన చేపట్టారు.సహకార రంగంలో విజయవంతమైన సంస్థల పనితీరును, నిర్వహణా పద్ధతులను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ఈ సందర్శన ప్రధాన ఉద్దేశ్యం. శిక్షణార్థులకు ములుకనూరు సొసైటీ అందిస్తున్న వివిధ రకాల సేవలు,రైతు సంక్షేమ కార్యక్రమాలు,పారదర్శక నిర్వహణ విధానాలపై సమగ్రంగా వివరించారు.సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి నూతన అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సహకార రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. "నూతనంగా నియమితులైన అధికారులు క్షేత్రస్థాయిలో ఇలాంటి ఉత్తమ సంస్థలను సందర్శించడం వల్ల వారి వృత్తిపరమైన బాధ్యతల్లో మరింత సమర్థవంతంగా పనిచేసే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ శిక్షణ సందర్శన తమ భవిష్యత్ విధుల్లో ఎంతో దోహదపడుతుందని నూతన అధికారులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**సంగారెడ్డి ఫిబ్రవరి 06 పీపుల్స్ డైరీ** ఘ్రల్కల్ మండలం లోని సీఎం సహాయ నిది తో పేద మధ్య తరగతి ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు గొంగ్లూర్ రాం చంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని లబ్దిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్దాయి పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు కమల్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కమల్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు వరం అయినటువంటి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వారికి కుటుంబ పాలిట ఓ దైవంగా నిలుస్తుందని అన్నారు. మొత్తం విలువైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోచారం లక్ష్మారెడ్డి, ఇసోజిపేట్ గోవర్ధన్, ముద్దాయి పేట కమల్ రెడ్డి, బగొంగ్లూర్ రామచంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ ఎం ప్రవీణ శ్రీనివాస్. ఉప సర్పంచ్ పిజి సత్యనారాయణ, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ రాఘవేందర్ రెడ్డి, చంద్రయ్య, నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించుకోవాలి



**మెదక్ మనోహరాబాద్ మండలం ఫిబ్రవరి 6 (పీపుల్స్ డైరీ) :** ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ కందల రాజ నర్సింలు ఆధ్వర్యంలో వేసవికాలం ముందస్తు జాగ్రత్తగా నూతనంగా 2 బోర్లకు శంకుస్థాపన చేశారు. వేసవికాలంలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకు ంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామ్ రెడ్డి, వాడు నెంబర్లు మాజీ తాజా సర్పంచ్ పెంటన్న, గ్రామ పెద్దలతో కలిసి శంకుస్థాపన చేశారు.

# సిపిఎం అభ్యర్థి పల్లపు వెంకటేష్ 18వ వార్డులో ముమ్మర ప్రచారం.

**కల్లు గీత కార్మిక సంఘం మద్దతు.**



**ఆర్మూర్, ఫిబ్రవరి 06 (పీపుల్స్ డైరీ) :** మున్సిపల్ ఎన్నికల్లో18 వ వార్డు నుండి సిపిఎం అభ్యర్థిగా పోటీలో ఉన్న పల్లెపు వెంకటేష్ కు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దతుగా ప్రచారంలో పాల్గొనడం జరిగింది.ఈరోజు స్థానిక పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీ, దూదేకుల కాలనీ ల్లో ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కోయేడ నర్సింహులు మాట్లాడుతూ నిరంతం పేదప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి పల్లపు వెంకటేష్ అని సమస్యల సాధనకై నిరంతరం పోరాడుతూ ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని ఇవ్వాలంటే సుత్తి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి అన్నారు.

# 14వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రచారం

**బొజు రమాదేవి రవీందర్ల విజయం కోసం ప్రచారం**



**సైదాపూర్ ఫిబ్రవరి 6 ( పీపుల్స్ డైరీ ) :** హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు కౌన్సిలర్‌గా బిఆర్ఎస్ పార్టీ గుర్తుపై పోటీ చేస్తున్న బొజు రమాదేవి రవీందర్ల ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ బాబు అదేశాల మేరకు ఈ ప్రచారం సైదాపూర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోమారపు రాజయ్య నేతృత్వంలో సాగుతోంది. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రమాదేవి రవీందర్ తో కలిసి ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. ప్రచార నిమిత్తములో వార్డులోని ప్రజలు రమాదేవి గెలుపు పై ధీ మా వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున మహిళలు ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సైదాపూర్ మాజీ వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి ఉపాధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ దుద్దెనపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు మట్టెల రవీందర్ మండల యూత్ నాయకులు మాధము స్వామి మహిపాల్ సింగ్ తాళ్లపల్లి వేణుగోపాల్ గౌడ్ అంజయ్య మహిళలు యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బీజేపీ పార్టీకి బిగ్ షాక్..

**కాంగ్రెస్ పార్టీలోకి బీజేపీ సీనియర్ నాయకుడు భాషవేణి భాస్కర్ యాదవ్..**



**హుజురాబాద్ టౌన్ ఫిబ్రవరి 6 (పీపుల్స్ డైరీ) :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం రోజు రోజుకు పెరుగుతుంది.తాజాగా హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 28వ వార్డుకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు భాషవేణి భాస్కర్ యాదవ్,అతని అనుచరులతో కలిసి హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు పార్టీ ఇంచార్జి.అనంతరం నూతనంగా చేరిన వారు మాట్లాడుతూ 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ దే అని,బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందం జరిగిన ప్రజలు మార్పుకు శ్రీకారం చుడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
శనివారం, 7 ఫిబ్రవరి 2026
సంపుటి : 15, సంచిక : 213


# హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**


**హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ : 81253 52721**



**సంగారెడ్డి, ఫిబ్రవరి 06 పీపుల్స్ డైరీ:** జిల్లాలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించేందుకు, సందేహాలను నివృత్తి చేయడానికి సంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, అభ్యంతరాలు, సమాచారం కోసం ప్రజలు హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ 81253 52721 కు కాల్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ హెల్ప్ డెస్క్ మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రభుత్వ సెలవు రోజులు సహా 24 గంటలు, మూడు షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వహిస్తూ నిరంతరంగా పనిచేస్తుందని తెలిపారు. హెల్ప్ డెస్క్‌కు అందే ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి, పరిశీలన అనంతరం ఎన్నికల నిబంధనలు మరియు మార్గదర్శకాల మేరకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రజలు ఈ హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సూచించారు.

# ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ ఎత్తుకెళ్లిన దుండగులు

**పంటలకు నిలిచిపోయిన సాగునీరు**



**ఏటూరు నాగారం ఫిబ్రవరి 6 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామ శివారులో దొంగల బీభవత్సం హల్చల్ రేపింది. గ్రామానికి చెందిన రైతు బుచ్చిరెడ్డి తన పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసి అందులోని కాపర్ వైర్ తస్కరించారు. నాట్లు వేసిన రైతులు సాగునీటికి ఎదురుచూస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకోవడం రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ దెబ్బ తినడంతో పొలాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పంటలకు నీరు అందగా భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇలాంటి దొంగతనాలు తరచుగా జరుగుతున్నాయని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులకు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు రైతులు తెలిపారు. దొంగతనాలకు పాల్పడ్డ వ్యక్తులను పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. దెబ్బతిన్న ట్రాన్స్ఫారంఅబఎ పునరుద్ధరించి రైతులకు విద్యుత్ సరఫరా చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం సొంత భవనంలోకి మార్పు

**హుజురాబాద్ టౌన్ ఫిబ్రవరి 6 (పీపుల్స్ డైరీ) :** హుజురా బాద్ విద్యానగరలో గల విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం విద్యుత్ శాఖ సొంత భవనంలోకి మారినట్లు విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గత కొంత కాలంగా హుజురాబాద్ విద్యానగర్లో కొనసాగుతున్న ఈ కార్యాలయం హుజూరాబాద్ కరీంనగర్ మెయిన్ రోడ్ బోర్నపల్లిలో గలమ33/11 కేవీ సబ్‌స్టేషన్ ఆవరణలో గల సొంత భవనంలోకి ఇటీవల మారినట్లు తెలియ జేసారు. హుజూరాబాద్ డివిజన్ పరిది లోని వినియోగదారులు ఈ మార్పును గమనించి విద్యుత్ కార్యాలయ పనులు, పిర్యాదులు ఇతర సమాచారం కొరకు కరీంనగర్ రోడ్ సబ్‌స్టేషన్ ఆవరణలో గల కార్యాలయంలో సంప్రదించాలని సంబంధిత అధికారులు తెలిపారు.

# గ్యాస్టిక్ సమస్యతో వృద్ధుడి ఆత్మహత్య



**శంకరపట్నం పిబ్రవరి:06 పీపుల్స్ డైరీ::** శంకరపట్నం మండలంలోని వంకాయగూడెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. అనారోగ్య సమస్యలను భరించలేక ఓ వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే వంకాయ గూడెం గ్రామానికి చెందిన కొండ నర్సయ్య (72)గత కొంతకాలంగా తీవ్రమైన గ్యాస్ట్రిక్ సమస్యతో బాధపడుతున్నారు. అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ కడుపునొప్పి తగ్గకపోవడంతో, ఆ నొప్పిని భరించలేక నర్సయ్య తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. శుక్రవారం జీవితంపై విరక్తి చెంది, ఇంట్లోనే గడ్డి మందు (పురుగుల మందు) తాగారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించేలోపే ఆయన మృతి చెందారు. మృతుని కుమారుడు కొండ సర్వేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు, ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ




**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 06, (పీపుల్స్ డైరీ):** మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనులపై 15వ విడత సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 01.04.2024 నుండి 31.03.2025 వరకు జరిగిన పనులపై ఈ తనిఖీ జరుగుతుంది. ఈ నెల 13.02.2026 శుక్రవారం ఉదయం 10:00 గంటలకు. భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు తప్పనిసరిగా హాజరై తమ పూర్తి సహకారాన్ని అందించాలని అధికారులు కోరారు. పనుల నిర్వహణలో పారదర్శకతను నిర్ధారించేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.

# పింఛన్ దారుల ఆనందాలు నిజమయ్యేనా..!

**ఏప్రిల్ నుండి పింఛన్ల పెంపు..?**



**చిట్యాల, ఫిబ్రవరి 6(పీపుల్స్ డైరీ) :** దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తున్నట్లు 2026 ఏప్రిల్ నెల నుండి పింఛన్ల పెంపుకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తుంది.

ఎన్నికల హామీలను అమలు చేయడమే లక్ష్యంగా చేయూత (ఆసరా) పింఛన్ల పెంపుతో పాటు దివ్యాంగుల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. ఈ క్రమంలోనే ముఖ్యంగా దివ్యాంగులకు నెలకు రూ.6,000 పింఛన్ అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులు ఇతర వర్గాలకు ప్రస్తుతం ఇస్తున్న రూ.2,016 పింఛన్‌ను రూ.4,000కు అలాగే దివ్యాంగులకు ప్రస్తుతం అందుతున్న రూ.4,016 పింఛన్‌ను రూ.6,000 పెంచే దిశగా ఆర్థిక శాఖతో కలిసి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలుస్తుంది. చేయూత పింఛన్ల పెంపు అది ఏ నెల నుండి అమలు చేస్తారనే అంశంపై ప్రభుత్వం నుండి క్లారిటీ రావాల్సి ఉంది. అధికారిక ప్రకటన త్వరలో రానుందని దీనిపై అధికార వర్గాలు త్వరలో ప్రకటన చేయనుందని సమాచారం.

**ఆర్థిక శాఖ ప్రణాళిక**

ఎన్నికల హామీ మేరకు వృద్ధులు, ఇతర వర్గాలకు ఇస్తున్న రూ.2,016 పింఛన్‌ను రూ.4,000కు, దివ్యాంగులకు అందుతున్న రూ.4,016 పింఛన్‌ను రూ.6,000కు పెంచే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఆర్థిక శాఖ ప్రణాళికల మేరకు ముందుగా దివ్యాంగులకు పెంపు అమలు చేసి ఆ తర్వాత దశలవారీగా మిగిలిన వర్గాలకు వర్తింపజేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. పింఛన్లతో పాటు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే అంశంపైనా కూడా ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

**44 లక్షల మందికి..**

దివ్యాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ రాష్ట్ర మంత్రులు స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 44 లక్షల మంది వివిధ వర్గాల ప్రజలు చేయూత పింఛన్లను పొందుతున్నారని గుర్తు చేశారు. పింఛన్లతో పాటు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే అంశంపై రవాణా శాఖ మంత్రి అధికారులు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలుస్తుంది.

**మరో లక్ష రూపాయల ప్రోత్సాహకం**

విద్యా రంగంలోనూ కీలక మార్పులు రానున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అంధులు బధిర విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అలాగే ఇప్పటివరకు పదో తరగతి వరకే పరిమితమైన బ్రెయిలీ లిపి పుస్తకాలను ఇంటర్మీడియట్ డిగ్రీ స్థాయి వరకు విస్తరించనున్నారు. దివ్యాంగుల కార్పొరేషన్ ద్వారా దాదాపు 8 వేల మందికి ఉచితంగా సహాయక పరికరాలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. అంతేకాకుండా దివ్యాంగ జంటల వివాహాలకు కల్యాణలక్ష్మి పథకంతో పాటు అదనంగా మరో లక్ష రూపాయల ప్రోత్సాహకం అందజేస్తున్నట్లు ఆ శాఖ మంత్రి గతంలోనే తెలిపారు. కొత్తగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామ సభల ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఈ చర్యలు అమలైతే రాష్ట్రంలోని లక్షలాది దివ్యాంగ కుటుంబాలకు ఆర్థికంగా సామాజికంగా పెద్ద ఊరట లభించనుందని ప్రభుత్వం భావిస్తోంది. పింఛన్ల పెంపు కోసం అర్హులైన లబ్ధిదారులు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. అలాగే చేయూత పింఛన్లకు కొత్తగా దరఖాస్తులు చేసుకోవడానికి సంబంధిత సైట్ ఓపెన్ చేసి కొత్తగా దరఖాస్తుదారులు దరఖాస్తు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అర్హులైన లబ్ధిదారులు కోరుతున్నారు.

# 15వ వార్డులో ఇంటింటి కుంకుమ బొట్టు ప్రచారానికి మంచి స్పందన

**వెల్లువెత్తుతున్న ప్రజాభిమానం**



**సైదాపూర్ ఫిబ్రవరి 6 ( పీపుల్స్ డైరీ ) :** హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు కౌన్సిలర్‌గా బిఆర్ఎస్ పార్టీ పోటీ చేస్తున్న అభ్యర్థి చిత్తారి మంజుల శ్రీనివాస్ కుంకుమ బొట్టు కార్యక్రమంతో ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ బాబు అదేశాల మేరకు ఈ ప్రచారం సైదాపూర్ మండల మాజీ ఎంపీపీ, తెలంగాణ ఎంపీపీల ఫోరం అధ్యక్షులు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో సాగుతోంది. ఈ కార్యక్రమంలో 15వ వార్డు యువకులు యువత కార్యకర్తలు పాల్గొని ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. ప్రజల వద్దకు వెళ్లి కుంకుమ బొట్టు పెట్టి ఆశీర్వాదం ఇస్తూ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను ప్రార్థించినారు బి ఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని చిత్తారి మంజుల శ్రీనివాస్ కోరుతున్నారు. వార్డులో అభ్యర్థికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండగా, బి ఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ప్రజల మద్దతుతో ఈ ఎన్నికల్లో గెలుపు ఖాయమనే విశ్వాసం పార్టీ నేతల్లో వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి సర్పంచ్ చిరంజీవి సైదాపూర్ మండల మాజీ ఎంపీటీసీ ఓదేలు గే సర్పంచ్ మాచ మల్ల శ్రీకాంత్ గారు ఉపసర్పంచ్ వీరేశం బి ఆర్ ఎస్ అధ్యక్షులు అరవింద్ యుగేందర్ మహమ్మద్ అఫ్జల్ పాషా ఆరిఫ్ మీజిఫ్ రఫీ ఆరిఫ్ ఇర్ఫాన్ ఖాజా సీనియర్ నాయకులు వార్డు సభ్యులు రాజు తదితరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మండల పరిషత్ అభివృద్ధి అధికారికి స్నేహ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం

- **నరెడ్ల సీతారాంరెడ్డి ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో**



**కమలాపూర్ ఫిబ్రవరి 6 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల అభివృద్ధి అధికారి గుండె బాబుకు కానిపర్తి స్నేహ సేవా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి నరెడ్ల సీతారాంరెడ్డి ఘనంగా సన్మానించారు. 2023 అక్టోబర్ తో సర్పంచుల పదవీకాలం ముగియడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో సర్పంచుల ఎన్నికలు వాయిదా వేస్తూ గ్రామ పంచాయితీలకు ప్రత్యేక అధికారులను నియమించారు. కానిపర్తి, శంబునిపల్లి, కమలాపూర్ గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో గుండె బాబు ను ప్రత్యేక అధికారిగా నియమించారు. దాదాపు రెండు సంవత్సరాలు ప్రత్యేక అధికారిగా తన విధి నిర్వహణలో క్రమశిక్షణతో నిజాయితీగా ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విధులను సక్రమంగా నిర్వర్తించారు. ఏగ్రామంలో అయినా ఎలాంటి సమస్య అయినా తన దృష్టికి రాగానే వెంటనే అక్కడికక్కడ పరిష్కరించేవారు కమలాపూర్ మండలంలోను మంచి పేరు సంపాదించుకున్నారు. అలాంటి వ్యక్తిని స్నేహ సేవా ఫౌండేషన్ గుర్తించి సన్మానించడం మంచిదని మండల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. గుండె బాబు లాంటి అభివృద్ధి అధికారి మన మండలానికి రావడం మనం చేసుకున్న అదృష్టమని అలాంటి వ్యక్తి సేవలు మనకు చాలా అవసరమని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రటరీ కన్నెబోయిన కిరణ్ డైరెక్టర్ జనగాని సాంబయ్య, కన్నెబోయిన రవీందర్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ రౌడీ రాజ్యం కావాలా?, కేసీఆర్ ప్రజారాజ్యం కావాలా?

- **రెండేళ్లుగా ఆర్మూర్ లో చీటర్స్,లూటర్స్ స్వైరవిహారం**
- **ఎక్కడ చూసినా ల్యాండ్, శాండ్, వైన్, మైనింగ్ మాఫియాలే**
- **కాంగ్రెస్, బీజేపీ నేతల అవినీతికి అంతే లేదు**
- **అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ అస్త్రం**
- **కాంగ్రెస్, బీజేపీల నిర్వాకంతోరెండేళ్ల లో పదేళ్లు వెనక్కిపోయిన ఆర్మూర్ అభివృద్ధి**
- **బీజేపీఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆర్మూర్ కుపట్టిన శని,కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి అవినీతి గని**
- **మళ్లీ బీఆర్ఎస్ గెలిస్తేనే ఆర్మూర్ కు మహర్దశ**
- **బీఆర్ఎస్ నేత,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**



**ఆర్మూర్, ఫిబ్రవరి 06 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ రౌడీ రాజ్యం కావాలా?, కేసీఆర్ ప్రజారాజ్యం కావాలా? అని నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రశ్నించారు. మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆర్మూర్ పట్టణంలో జరిగిన పలు సభలు, సమావేశాలలో ఆయన మాట్లాడుతూ రెండేళ్లుగా ఆర్మూర్ పట్టణంలో చీటర్స్, లూటర్స్, స్వైరవిహారం చేస్తున్నారని ఆరోపించారు. ఎక్కడ చూసినా కాంగ్రెస్, బీజేపీల కనుసన్నల్లో దోపిడీకి పాల్పడుతున్న ల్యాండ్, శాండ్, వైన్, మైనింగ్ మాఫియాలే దర్శనమిస్తున్నాయని ఆయన అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతల అవినీతికి అంతే లేకుండా పోయిందని ఆయన ఆరోపించారు. ఆర్మూర్ పట్టణం బీఆర్ఎస్ పాలనలో ఎట్లుంది? ఇప్పుడెట్లుంది ? అన్న విషయాన్ని ప్రజలు ఖేరీజ్ వేసుకోవాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ మే బీఆర్ఎస్ అస్త్రమన్నారు. ఎమ్మెల్యేగా పదేళ్ళ పాటు తాను ఎన్ని అభివృద్ధి కార్యక్రమా లు మంజూరు చేయించానో ప్రజలకు తెలుసన్నారు. ఆర్మూర్ ను రెవెన్యూ డివిజన్, ఆర్మూర్ కు వందపడకల ఆసుపత్రి , 11 బైపాస్ రోడ్లు, సిద్దులగుట్ట కు రూ.20 కోట్లతో ఘాట్ రోడ్డు , అర్బన్ పార్క్, ఆర్మూరు అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణ వంటి ఎన్నో పథకాలు సాధించా. పట్టణంలో 18పార్కులు నిర్మించానని, గూండ్ల చెరువు మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి రూ. 4కోట్లు మంజూరు చేయించానని, మల్లారెడ్డి చెరువు అభివృద్ధికి రూ.3కోట్లు మంజూరు చేయించానని, కోటి రూపాయల నిధులు వెచ్చించి 10జిమ్ లు ఏర్పాటు చేయించానని జీవన్ రెడ్డి వివరించారు. నిజాం సాగర్ కెనాల్ పై వంతెన నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేయించానన్నారు. కాంగ్రెస్, బీజేపీల నిర్వాకంతో రెండేళ్ల లో ఆర్మూర్ అభివృద్ధి పదేళ్లు వెనక్కి పోయిందని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో మంజూరైన పథకాలకు ప్రారంభోత్సవం చేయడం తప్ప ఈ రెండేళ్లలో ఒక్క కొత్త పథకమైనా సాధించారా? అని ఆయన మండిపడ్డారు. రెండేళ్ల లో కాంగ్రెస్ బీజేపీ లు ఆర్మూర్ అభివృద్ధికి చేసింది గుండుసున్నా అని ఆయన విమర్శించారు. బీజేపీఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆర్మూర్ కుపట్టిన శని, కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి అవినీతి గని అని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. అమలుకు అలవికాని హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అటకెక్కించిందని ఆయన దుయ్యబట్టారు. పాలన చేతకాని రేవంత్ రెడ్డి విపక్ష నేతలను సంస్కారహీనంగా తిడుతున్నాడని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన తులం బంగారం, స్కూటీలు, పెంచి ఇస్తామన్న పెన్షన్లు, నిరుద్యోగ భృతి, ఉద్యోగ నియామకాలు ఏమయ్యాయని ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీయా లని ఆయన కోరారు. మళ్లీ బీఆర్ఎస్ గెలిస్తేనే ఆర్మూర్ కు మహర్దశ పడితుందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ ను దీవించండి. కేసీఆర్ పాలన మళ్లీ వస్తేనే మనకు న్యాయం జరుగుతుందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఏ వార్డులో చూసినా కారు గెలవాలి, సారే కావాలి, కేసీఆరే రావాలి అని ప్రజలు కోరుకుంటున్నా రన్నారు. కారు గుర్తుకు ఓటేసి కాంగ్రెస్, బీజేపీల పీడను వదిలించాలని జీవన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మీట్ యువర్ సీపీ'.. ఇక సజ్జనార్ సార్ ను నేరుగా కలవచ్చు!

- హైదరాబాద్‌లో 'మీట్ యువర్ సీపీ' కార్యక్రమం ప్రారంభం
- ప్రజలు నేరుగా కమిషనర్‌ను కలిసి సమస్యలు చెప్పుకునే అవకాశం
- అపాయింట్‌మెంట్ లేకుండానే సీపీతో భేటీ అయ్యే వెసులుబాటు
- ప్రతిరోజూ మధ్యాహ్నం 2 నుంచి బంజారాహిల్స్‌లోని హెడ్ క్వార్టర్స్‌లో భేటీ

ప్రతి శుక్రవారం పాతబస్తీలో ప్రత్యేకంగా సమావేశం

ప్రజలకు, పోలీసులకు మధ్య సంబంధాలు బలోపేతం చేసే దిశగా హైదరాబాద్ నగర పోలీసులు మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నగరవాసులు తమ సమస్యలు, ఫిర్యాదులు, సూచనలను నేరుగా కమిషనర్‌కే తెలియజేసేందుకు వీలుగా 'మీట్ యువర్ సీపీ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఈ కొత్త కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. దీని ద్వారా ఎలాంటి ముందస్తు అపాయింట్‌మెంట్ అవసరం లేకుండానే ప్రజలు ఆయన్ను కలిసి తమ గోడు వెళ్లబోసుకోవచ్చు. ఈ కార్యక్రమం ఈ వారం నుంచే అమల్లోకి వచ్చింది. ప్రతిరోజూ మధ్యాహ్నం 2 గంటల నుంచి బంజారాహిల్స్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (౦+−×జజజ)లో ఉన్న పోలీస్ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ప్రజలకు అందుబాటులో ఉంటారు. ముఖ్యంగా, పాతబస్తీ వాసులు సుదూరం ప్రయాణిం చాల్సిన అవసరం లేకుండా, వారి సౌకర్యార్థం ప్రతి శుక్రవారం పురానీ హవేలీలోని కొత్వాల్ హౌస్‌లో ప్రత్యేకంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. శాంతిభద్రతలు, ట్రాఫిక్ నిర్వహణ, స్థానిక భద్రత వంటి అనేక అంశాలపై ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు స్వీకరించి, వాటిని సత్వరమే పరిష్కరించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత విభాగాలకు పంపించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. పారదర్శకమైన పోలీసింగ్‌ను అందించడంలో భాగంగానే ఈ చొరవ తీసుకున్నట్లు పేర్కొన్నారు. 'మీట్ యువర్ సీపీ' కార్యక్రమం గురించి కమిషనర్ సజ్జనార్ తన 'ఎక్స్' ఖాతా



ద్వారా ఒక వీడియోను పంచుకున్నారు. ప్రజలతో నేరుగా మమేకమవడం ద్వారా వారిలో పోలీసులపై నమ్మకాన్ని పెంచవచ్చని, ఈ అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సైబర్ మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయడం, ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి రివార్డులు ఇవ్వడం వంటి కార్యక్రమాలతో పాటు, ఈ కొత్త చొరవ కూడా పోలీసు శాఖకు ప్రజలను మరింత చేరువ చేస్తుందని భావిస్తున్నారు.

# తెలంగాణలో రెండో వాహనంపై 2 శాతం అదనపు పన్ను రద్దు

- తెలంగాణలో వాహనదారులకు గుడ్ న్యూస్.. రెండో వాహనంపై అదనపు పన్ను రద్దు
- రవాణా శాఖ ప్రతిపాదనకు సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్
- ప్రజలపై భారం తగ్గనుండగా, ప్రభుత్వానికి రూ.100 కోట్ల ఆదాయం కోత
- వాహన్ పోర్టల్‌లో సాంకేతిక సమస్యల కారణంగా ప్రభుత్వ నిర్ణయం

త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం

తెలంగాణలో రెండో వాహనం కొనుగోలు చేసేవారికి రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించనుంది. రెండో వాహనం కొనుగోలుపై విధిస్తున్న 2 శాతం అదనపు జీవితకాల పన్నును (లైఫ్‌ట్యాక్స్) రద్దు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రవాణా శాఖ పంపిన



ప్రతిపాదనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రెండో వాహనం కొనేవారు అదనంగా 2 శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఉదాహరణకు రూ.1.20 లక్షల విలువైన బైక్‌ను రెండో వాహనంగా కొంటే రూ.2,400 అదనంగా కట్టాల్సి వస్తోంది. ఈ విధానం వల్ల ప్రభుత్వ ఖజానాకు ఏటా రూ.80 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు ఆదాయం సమకూరుతోంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఈ మొత్తం ఆదాయం తగ్గినా, ప్రజలపై ఆర్థిక భారం తగ్గుతుంది. కాలుష్య నియంత్రణలో భాగంగా రెండో వాహనాల కొనుగోళ్లను నిరుత్సాహ పరిచేందుకు గతంలో ఈ పన్నును ప్రవేశపెట్టారు. అయితే, చాలామంది ఈ పన్నును తప్పించుకోవడానికి తమ కుటుంబసభ్యుల పేర్ల మీద వాహనాలు రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. దీనివల్ల బీమా క్లెయిమ్‌ల సమయంలో సాంకేతిక ఇబ్బందులు ఎదు-రవుతున్నాయి. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం జాతీయ డిజిటల్ ప్లాట్‌ఫామ్ 'వాహన్'లో చేరాలని నిర్ణయించింది. ఈ పోర్టల్‌లో ఒక వ్యక్తికి ఇదివరకే వాహనం ఉందో లేదో గుర్తించేందుకు ప్రత్యేక ఆప్షన్ లేదు. దీనికోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించడం ఖర్చుతో కూడుకున్న పని కావడంతో ఈ అదనపు పన్నును రద్దు చేయడమే సరైన మార్గమని రవాణా శాఖ ప్రభుత్వానికి సూచించింది. ఈ ప్రతిపాదనకు సీఎం అంగీకరించడంతో వాహనదారులకు త్వరలోనే శుభవార్త అందనుంది.

# సీపీఎం నుంచి తమ్మినేని సోదరుడు కోటేశ్వరరావు బహిష్కరణ

- పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించారని చర్యలు
- అభ్యర్థి నామినేషన్ ఉపసంహరణే ప్రధాన కారణం
- పరోక్షంగా కాంగ్రెస్‌కు సహకరించారనే ఆరోపణలు
- తమ్మినేని కుటుంబాల మధ్య 'సయోధ్య'పై పార్టీ సీరియస్

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం సోదరుడు తమ్మినేని కోటేశ్వరరావుపై పార్టీ నాయకత్వం కఠిన చర్యలు తీసుకుంది. పార్టీ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించారన్న కారణంతో ఆయన్ను ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరిస్తున్నట్లు ఖమ్మం రూరల్ మండల కమిటీ ప్రకటించింది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చోటుచేసుకున్న పరిణామాలు ఈ నిర్ణయానికి దారితీశాయి. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు (తెల్దారుపల్లి) నుంచి సీపీఎం అభ్యర్థిగా కోటేశ్వరరావు భార్య విజయలక్ష్మి నామినేషన్ వేశారు. అయితే, పార్టీకి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఆమె తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీనివల్ల కాంగ్రెస్ అభ్యర్థి తమ్మినేని మంగతాయి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్వయానా పార్టీ ముఖ్య నేత సోదరుడే ఇలా అభ్యర్థిని పోటీ నుంచి తప్పించి కాంగ్రెస్‌కు దారి సుగమం చేయడంపై సీపీఎం కేడర్ ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజానికి ఏకగ్రీవంగా ఎన్నికైన మంగతాయి, దివంగత నేత తమ్మినేని కృష్ణయ్య భార్య. 2022లో కృష్ణయ్య హత్యకు గురైన ఘటనలో కోటేశ్వరరావు నిందితుడిగా ఉన్నారు. ఆ హత్య తర్వాత రెండు కుటుంబాల మధ్య తీవ్ర విభేదాలు నెలకొన్నాయి. అయితే, గ్రామంలో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తకూడదనే ఉద్దేశంతో కొందరు పెద్దల సమక్షంలో జరిగిన రాజీలో భాగంగానే విజయలక్ష్మి తప్పుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. కుటుంబాల మధ్య గొడవలు సద్దుమ-ణిగినందుకు గ్రామస్థులు సంతోషించినా, పార్టీ అభ్యర్థిని స్వతంత్రంగా తప్పించడం క్రమశిక్షణ ఉల్లంఘనేనని సీపీఎం స్పష్టం చేసింది. గతంలోనూ కోటేశ్వరరావు



వ్యవహారశైలిపై పార్టీ అంతర్గతంగా హెచ్చరించినప్పటికీ మార్పు రాలేదని సీపీఎం నాయకులు చెబుతున్నారు. వ్యక్తిగత నిర్ణయాలను పార్టీపై రుద్దడం, అభ్యర్థులను ఉపసంహరించుకోవడం వంటి చర్యలను ఉపేక్షించకూడదనే ఉద్దేశంతోనే ఈ బహిష్కరణ వేటు వేసినట్లు తెలుస్తోంది. ఖమ్మం రాజకీయాల్లో ముఖ్యంగా తమ్మినేని కుటుంబానికి పట్టున్న ప్రాంతంలో ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది.

# నేను.. జాతరకు దూరంగా ఉండలేదు.. ప్రతిపక్షాలది తప్పుడు ప్రచారం

- ఈసారి పెరగనున్న హుండీ ఆదాయం
- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హనుమకొండ: మేడారం జాతరకు తాను దూరంగా ఉన్నానని జరుగుతున్న ప్రచారాన్ని దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి మంత్రి కొండా సురేఖ(ఖశీఅఱ్ఱ ాబతీవఖ్ఱు) తిప్పికొట్టారు. హనుమకొండ పబ్లిక్‌గార్డెన్ సమీపంలోని టీటీడీ కల్యాణ మండపంలో మేడారం హుండీల లెక్కింపును ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఉండి జాతరకు రాకుండా ఎలా ఉంటాన్నారు. పను ల ఒత్తిడి వల్ల ఒకటీ రెండు సార్లు మాత్రమే రాలేద ని చెప్పారు. తాను ఎప్పుడూ ఇద్దరు తల్లులు గద్దెపైకి వచ్చిన తర్వాతే వస్తానన్నారు. దీనిని ఆసరా చేసుకొని కొందరు రాలేదన్న ప్రచారం చేశారని అన్నారు. ఎవరు కూడా అమ్మవార్ల దగ్గర రాజకీయం చేయరన్నారు. ఇన్ని కోట్లు ఖర్చు పెట్టి, ఇంత కష్టపడి గద్దెలను కట్టిన తర్వాత మేం రాజకీయం ఎందుకు చేసుకుంటామన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేశామన్నారు. కనుకనే గద్దెల నిర్మాణం జరిగిందన్నారు. ఎక్కడ, ఏ చిన్న అభిప్రాయ భేదం, చర్చ జరగలేదన్నారు. ఇంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నిర్మాణం చేసినప్పుడు ప్రతిపక్షాలు సానుకూలంగా మాట్లాడాలని, కానీ విమర్శించడమనేది వారి విజ్ఞతకే వది లేస్తున్నానన్నారు.

**పెరగనున్న హుండీ ఆదాయం**

ఈసారి మేడారం జాతర ఆదాయం పెరిగే అవకాశం




ఉందని మంత్రి సురేఖ తెలిపారు. జాతరకు గతంలో కన్నా కోటిమంది ఎక్కువగా వచ్చారని, దీనితో ఆదాయం కూడా పెరగవచ్చునన్నారు. వాస్తవంగా 50లక్షల మంది అదనంగా వస్తారని అంచనా వేశామని, తల్లుల గద్దెలను సుందరీకరించడం వల్ల అనుకున్నదానికన్నా ఎక్కువ మంది భక్తులు వచ్చారన్నారు. భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో సహజంగానే జాతరలో కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. కోట్లాది మంది భక్తులు ఉప్పెనలా వచ్చినప్పుడు ఇలాంటివి జరగడం సహజమని, ప్రతిపక్షాలు దీన్ని రాజకీయం చేయాలని ప్రయత్నిం చారన్నారు. అయినా కూడా జాతర ప్రశాంతంగా జరిగిందని మంత్రి చెప్పారు. తల్లుల గద్దెల వద్ద కొన్ని రాళ్లు ఊడి చెదిరిపోయాయని, వాటిని త్వరలోనే పునర్మించి, ఇక ముందు అలా జరగకుండా ఉండేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటాన్నామన్నారు. భక్తులు ఎప్పుడైనా వచ్చి తల్లులను దర్శనం చేసుకునేలా, వారు అక్కడ బస చేసేలా మరిన్ని ఏర్పాట్లు చేయాలన్నది ముఖ్యమంత్రి ఆలోచన అన్నారు. సీఎం ఆలోచన మేరకు గద్దెల పనులను పునఃప్రారంభిస్తామని తెలిపారు. హుండీల సంఖ్య పెరిగినందువల్ల లెక్కింపునకు ఎక్కువ రోజులు పట్టవచ్చునన్నారు. జాతరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, పొరుగు రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా ఎన్ఆర్ఐలు పెద్ద సంఖ్యలో వచ్చారని, దీనితో హుండీల్లో పెద్దమొత్తం విదేశీ కరెన్సీ కూడా కానుకల రూపంలో పడ్డాయని మంత్రి చెప్పారు.

# మున్సిపల్ పోరులో హామీల బాండ్ పేపర్

**పెళ్లికి రూ.25 వేలు, ఆడపిల్ల పుడితే రూ.10 వేలు అందిస్తానని వెల్లడి**

**బాండ్ పేపర్ తో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం**



తెలంగాణలో మున్సిపల్ పోరు రసవత్తరంగా మారింది. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ము-ఎగియగా.. బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకోవడానికి వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. కార్పొరేటర్ గా గెలిపిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తామని హామీ ఇస్తున్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ పోరులో నిలిచిన ఓ అభ్యర్థి తనను గెలిపిస్తే సొంత డబ్బుతో సంక్షేమ కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ మేరకు తన హామీలను బాండ్ పేపర్ పై రాసిచ్చారు. ఆ బాండ్ పేపర్ తో ఇంటింటికీ తిరుగుతూ తనకు ఓటేయాలంటూ ప్రచారం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే..సుల్తానాబాద్ మున్సిపాలిటీ 9వ వార్డు నుంచి ఆల్ ఇండియా ఫ్వార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున గొట్టం మహేశ్ పోటీ చేస్తున్నారు. తనను గెలిపిస్తే చేపట్టబోయే పనులు, వార్డు ప్రజల సంక్షేమం కోసం అమలు చేయబోయే పథకాలను మహేశ్ ఓ బాండ్ పేపర్ పై రాసి మరీ విడుదల చేశారు. వార్డులో పెళ్లి చేసుకునే యువతులకు రూ.25,016 కానుక, ఆడపిల్ల పుడితే రూ.10,016, మగ పిల్లాడు పుడితే రూ.5,016 అందిస్తానని చెప్పారు. ఈ హామీలను అమలు చేయలేకపోతే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తానని బాండ్ పేపర్ లో పేర్కొన్నారు.

# ఆఫీస్ భవనంపై నుంచి దూకి యువతి ఆత్మహత్య

**మూడో అంతస్తు నుంచి దూకిన అనిత**



హైదరాబాద్ కేపీహెచ్‌బీ కాలనీలో గురువారం ఒక దారుణ ఘటన చోటుచేసుకుంది. ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న అనిత (23) అనే యువతి, తాను విధులు నిర్వహిస్తున్న కార్యాలయ భవనం పైనుంచే దూకి ప్రాణాలు తీసుకుంది. సీబీసీఐడీ కాలనీలోని కంపెనీ ప్రాంగణంలో జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా మద్దినాయనిపల్లికి చెందిన అనిత, ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చి ప్రైవేటు ఉద్యోగంలో చేరింది. అయితే, గత కొంతకాలంగా ఆమె కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల ఏర్పడిన మానసిక ఒత్తిడి తట్టుకోలేక, తీవ్ర నిరాశతో భవనం మూడో అంతస్తు నుంచి దూకేసిందని ప్రాథమిక సమాచారం. కిందపడటంతో తీవ్ర గాయాలైన ఆమెను వెంటనే నిజాంపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. పరిస్థితి విషమించడంతో ఆమె చికిత్స పొందుతూ మరణించింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనిత తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆరోగ్య సమస్యల కారణంగానే ఆమె ఈ తీవ్ర నిర్ణయం తీసుకుని ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. అయితే, ఆత్మహత్యకు వెనుక పని ఒత్తిడి లేదా ఇతర వ్యక్తిగత కారణాలు ఏవైనా ఉన్నాయా అనే కోణంలో కూడా విచారణ జరుపుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# భాగ్యనగరంలో రెచ్చిపోయిన నేపాలీ గ్యాంగ్



జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధి నందగిరి హిల్స్‌లోని ఓ ఇంట్లో దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. ఆ ఇంట్లో విలువైన బంగారు ఆభరణాలను దొంగలు దోచుకెళ్లారు. ఈ ఘటనపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**వాచ్‌మెన్‌కు మత్తు మందు :** పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందగిరి హిల్స్‌లోని ఓ ఇంట్లో దోపిడీ దొంగలు విలువైన బంగారు ఆభరణాలను చోరీ చేశారు. మొదటగా.. ఆ ఇంటి వద్ద సెక్యూరిటీగా ఉన్న వాచ్‌మెన్‌కు మత్తుమందు కలిపి ఇచ్చారు. ఆ తర్వాత ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్లేలా చేశారు. వాచ్‌మెన్ మత్తులోకి జారుకోగానే దొంగలు ఇంట్లోకి చొరబడ్డారు. ఇంటి లాకర్‌లోని బంగారు ఆభరణాలు మొత్తం ఎత్తుకెళ్లారు. ఈ చోరీ కేసులో నలుగురు నేపాలీలను ప్రధాన అనుమానితులుగా భావిస్తున్నారు పోలీసులు.

**దొంగల కోసం గాలింపు :** బాధితుల ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. దొంగల కదలికలను గుర్తించేందుకు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. దొంగలు నగరం విడిచి వెళ్లకుండా విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌లలో ముమ్మర తనిఖీలు చేస్తున్నట్లు సమాచారం. గతంలోనూ ఈ తరహా నేరాలకు పాల్పడిన పాత నేరస్థుల జాబితాను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. నగరంలో నేపాలీ గ్యాంగ్‌ల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో కొత్తగా పని మనుషులు, వాచ్‌మెన్‌లను నియమించే సమయంలో వారి ఆధార్ కార్డులు, పూర్తి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని పోలీసులు సూచిస్తున్నారు.

# పొట్లపల్లిలో మహాశివరాత్రి ఉత్సవ సమీక్ష సమావేశం



**హుస్నాబాద్, ఫిబ్రవరి 06, (పీపుల్స్ డైరీ) :** హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలో శ్రీ స్వయంభు రాజరాజేశ్వర దేవస్థానం లో ఫిబ్రవరి 15న జరగబోయే మహాశివరాత్రి వేడుక సమీక్ష సమావేశం, గోడపు గోడ పోస్టర్ల విడుదల పొట్లపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగినది. అంగరంగ వైభవంగా జరిగే మహాశివరాత్రి వేడుక శ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం జరిగే విధంగా ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అందుకు సంబంధించిన సౌకర్యాలు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని విధాల సదుపా దైవదర్శనం కోసం వచ్చే భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, విద్యుత్ శాఖ ఆరోగ్య శాఖ, అన్ని శాఖల అధికారులు హాజరైనారు. ఇందులో హుస్నాబాద్ ఏసిపి, సీఐ, ఎస్ఐ, ఎమ్మార్వో, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్ రాచపల్లి శ్రీనివాస్, ఉప సర్పంచ్, పాలకవర్గం, ఫైర్ డిపార్ట్మెంట్ ఎస్సై హెల్త్ డిపార్ట్మెంట్ ఆర్టీసీ డిపో మేనేజర్, అన్ని శాఖల అధికారులు, మహిళలు నాయకులు గ్రామస్తులు అందరూ పాల్గొన్నారు.

## అంగన్వాడీ స్కూల్ కు టేబుల్ ఫ్యాన్ బహుకరణ

**6వ వార్డ్ నెంబర్ కత్తి సురేష్**



**వీణవంక ఫిబ్రవరి 06( పీపుల్స్ డైరీ)** : మండలం లోని కొండపాక గ్రామానికి చెందిన 6వ వార్డ్ నెంబర్ కత్తి సురేష్ వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అంగన్వాడీ పిల్లలకు ఎండ దెబ్బ తాకకుండా ఉండేందుకు టేబుల్ ఫ్యాన్ అందచేశారు. పిల్లలు భవిష్యత్ లో మంచి గా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ సర్పంచ్ దాట్ల విరస్వామి కి కత్తి సురేష్ కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ కోడిపల్లి మల్లెశ్వరి కంది మాదవి ఆయమ్మ లు కోలుగురి రాధా రాచర్ల స్వరూప పిల్లలు తల్లి తండ్రులు పాలుగోన్నారు.

## పేదరిక నిర్మూలనకు సరికొత్త పథకం తీసుకొస్తున్నాం

**కేరళలో అమలు చేస్తున్న 'కుటుంబశ్రీ' తరహా పథకం తెస్తున్నామన్న సీతక్క**



తెలంగాణ మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు రాష్ట్రంలో కొత్త పథకాన్ని ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. కేరళలో అమలు చేస్తున్న 'కుటుంబశ్రీ' మోడల్ ను అనుసరించి ఈ పథకానికి రూపకల్పన చేస్తున్నామని చెప్పారు. కేరళలో ఒక సర్వే నిర్వహించారని... దాని ద్వారా 65 వేల మంది పేదలను గుర్తించి, వారిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారని సీతక్క తెలిపారు. అదే తరహాలో తెలంగాణలో మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా సర్వే చేయించి, పేదరికంలో ఉన్న వారిని గుర్తిస్తామని చెప్పారు. సర్వే పూర్తయిన తర్వాత ప్రతి పేద కుటుంబానికి తగిన సాయం అందిస్తామని సీతక్క తెలిపారు. ప్రభుత్వ ఖజానాపై ఆర్థిక భారం పడినా పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు. ఈ కొత్త పథకం ద్వారా రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

## శ్రీ మత్స్యగీరింద్ర స్వామి 10 న హుండీల లెక్కింపు

**శంకరపట్నం పీబ్రవరి:06 పీపుల్స్ డైరీ :** శంకరపట్నం మండలం కొత్తగట్టు మత్స్యగిరింద్ర స్వామి హుండీలను. ఈ నెల 10 వ తేది న ఆలయ ప్రాంగణములో లేక్కిశీ చునున్నట్టు ఈవో కె. సుధాకర్ తెలిపారు.

## అంగన్‌వాడీ సేవలు ప్రతి ఒక్కరికీ అందాలి

**సర్పంచ్ దుర్గపు సుజాత.**



**శంకరపట్నం పిబ్రవరి:06 పీపుల్స్ డైరీ :** శంకరపట్నం మండ లంలోని తాడికల్-2 అంగన్ వాడీ కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ దుర్గపు సుజాత తిరుపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ గ్రామస్తులందరూ తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించి, అక్కడ అందించే ప్రీ-స్కూల్ విద్యను వినియోగించుకోవాలని కోరారు. అంగన్‌వాడీ సేవలు ప్రతి ఒక్కరికీ అందాలని ఆమె ఆకాంక్షించారు. సూపర్వైజర్ అరుణ గర్భిణీలు, బాలింతలకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం అందించే అనుబంధ పోషకాహారాన్ని సక్రమంగా తీసుకోవాలని, అలాగే నిత్యం తీసుకునే ఆహారంలో చక్కెర మరియు నూనె వాడకాన్ని తగ్గించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్ అజయ్, పిల్లలకు పలకలను పంపిణీ చేశారు. అనంతరం చిన్న పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సరస్వతి, వినోద, అంగన్‌వాడీ టీచర్ రాణి, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఇసుక లారీల కు సమీప రీచ్ లలో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలి

**ఎస్సై ఆవుల తిరుపతి**



**వీణవంక ఫిబ్రవరి 06( పీపుల్స్ డైరీ) :** మండలంలోని పోతిరెడ్డి పల్లి కొండపాక బ్లాక్ 1 బ్లాక్ 2 చల్లూరు బ్లక్ లారీల నుంచి వస్తున్న సమస్యలపై స్పందించిన ఆయన, ఈ విషయాన్ని టీజీ ఎండీ సి కరీంనగర్ అధికారులకు ఇప్పటికే తెలియజేసారు. ఇసుక రీచ్‌ల నుంచి భారీ వాహనాలు నిరంతరం రాకపోకల కారణంగా రహదారుల పై తీవ్రమైన దుమ్ము లేచి పరిసర ప్రాంతాలు పూర్తిగా దుమ్ముతో కప్పబడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన ఉన్న పంటల పై దుమ్ము పారాడంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి ప్రజల ఆరోగ్యానికి కూడా ముప్పుగా మారుతోందని పేర్కొన్నారు. అదేవిధంగా, ఇసుక రవాణా చేసే లారీలకు సరైన పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో లారీలు రోడ్డుపక్కనే నిలిపివేయాల్సి వస్తోంది. అని దీని వల్ల సాధారణ రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజా భద్రత, రైతుల హితం, రహదారి సౌకర్యం దృష్టిలో ఉంచుకొని చర్యలు తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులను కోరినట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు ఇసుక రీచ్‌ల సమీపంలో లారీలకు తగిన పార్కింగ్ స్థలాలు తక్షణమే ఏర్పాటు చేయాలి రోడ్డుపై దుమ్ము కాలుష్యాన్ని నియంత్రించేందుకు రోజుకు కనీసం మూడు సార్లు నీటిని చల్లే విధంగా చర్యలు తీసుకోవాలి. ట్రాఫిక్ అంతరాయం లేకుండా రవాణా సక్రమంగా సాగేలా కఠిన పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి ప్రజల ప్రాణాలు, రైతుల జీవనోపాధి రహదారి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదు అని ఆవుల తిరుపతి తెలిపారు.

# బాబోయ్.. పులి.. కుందారంలో పాదముద్రల గుర్తింపు

- ట్రాకర్‌తో కచ్చితమైన కదలికల కోసం అన్వేషణ
- కెమెరా ట్రాప్స్.. థర్మల్ డ్రోన్‌లతో పరిశీలన
- నిడిగొండ వైపు వెళ్లినట్లు అధికారుల వెల్లడి



లింగాలఘణపురం(వరంగల్): మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి బయలుదేరిన మగ పులి లింగాలఘణపురం మండలం కుందారం శివారుకు చేరుకున్నట్లు అటవీశాఖాధికారులు గుర్తించారు. బుధవారం రాత్రి కుందారం శివారులో సంచరించినట్లు స్థానిక రైతులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో లింగాలఘణపురం ఎస్సై బండి శ్రవణ్‌కుమార్ వణ్యప్రాణుల సంరక్షణా విభాగానికి సమాచారాన్ని చేరవేశారు. దీంతో గురువారం నాడు కుందారం చేరుకున్న అటవీశాఖాధికారులు పులి తిరిగిన ప్రదేశాన్ని పాదముద్రల (పగ్ మార్క్స్) ఆధారంగా పరిశీలించి పులి సంచరిస్తున్నట్లు నిర్ధారించారు. వారం పదిరోజులుగా యాదాద్రిభువనగిరి, సిద్ధిపేట జిల్లాలో సంచరించిన పులి.. తాజాగా రెండు రోజుల కిందట జనగామ జిల్లాలోకి ప్ర వేశించింది. మొదట బచ్చన్నపేట మండలంలోకి ప్రవేశించి తిరిగి యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు, శారాజీపేట మీదుగా జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం జీడికల్ నుంచి బుధవారం నాటికి కుందారం శివారులోకి ప్రవేశించింది. అప్పటికే పగ్‌మార్క్స్ ద్వారా పులి ట్రాకర్‌ను పరిశీలిస్తున్న అటవీశాఖాధికారులు.. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ కచ్చితమైన కదలికలను తెలుసుకునేందుకు కెమెరా ట్రాప్స్, థర్మల్ డ్రోన్స్‌తో అన్వేషిస్తుండటం గమనార్హం. కాగా, పులి సంచారం నేపథ్యంలో జిల్లా ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పులి ఎక్కడి నుంచి ఎటు వైపు వెళ్తుందో అర్థంకాక బావుల వద్ద ఉన్న డెయిరీ ఫామ్‌లు, పాడిగేదెలతో పాటుగా ఇతర ప శు వులను కాపాడుకునేందుకు రైతులు కంటిమీద కును కు లేకుండా అష్టకష్టాలు పడుతున్నారు. అయితే కుందారం మీదుగా రఘునాథపల్లి మండలం నిడిగొండ వైపుకు పులి వెళ్లినట్లు పాదముద్రల ఆధారంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కొండల్‌రెడ్డి నిర్ధారించారు. మరోవైపు పులికి ఎలాంటి హాని కలగకుండా ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోకుండా సురక్షితంగా పులిని బంధించేందుకు అటవీశాఖాధికారులు శ్రమిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రధానంగా నిడిగొండ, శ్రీమన్నారాయణపురం, బానాజీపేట, రఘునాథపల్లి, కన్నాయిపల్లి, గబ్బెట గ్రామాల్లో టాంటాం వేయించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు సయ్యద్ ఇజాజ్ అహ్మద్, రమేశ్, లింగాలఘణపురం బీట్ ఆఫీసర్ రమేశ్, సెక్షన్ ఆఫీసర్ శోభారాణితో పాటుగా టైగర్ ట్రాకర్స్ పాల్గొన్నారు.

# సినీ రంగ అభివృద్ధిపై సలహాలు, సూచనలు ఇస్తుంటారన్న ఉప ముఖ్యమంత్రి

- సినీ పరిశ్రమలోని సమస్యల పరిష్కారం కోసం దిల్ రాజు మాతో మాట్లాడుతుంటారు: మల్లు భట్టి విక్రమార్క
- టాలీవుడ్ ఎలాంటి సాయం కోరినా ప్రభుత్వం చేస్తుందని హామీ
- గద్దర్ అవార్డుల వేడుకను దిల్ రాజు బాధ్యతాయుతంగా తీసుకున్నారని వ్యాఖ్య



చిత్ర పరిశ్రమలోని సమస్యల పరిష్కారం కోసం ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) ఛైర్మన్ దిల్ రాజు ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో మాట్లాడుతుంటారని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సినీ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం తరఫున ఎలాంటి కార్యక్రమాలు చేయాలన్నా సలహాలు, సూచనలు ఇస్తుంటారని, అందుకు ఆయనను అభినందిస్తున్నానని అన్నారు. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ కమిటీ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, టాలీవుడ్ ఎలాంటి సాయం కోరినా తెలంగాణ ప్రభుత్వం చేస్తుందని హామీ ఇచ్చారు. తెలుగు చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. భారతీయ చలన చిత్ర పరిశ్రమకు హైదరాబాద్‌ను కేంద్రంగా చేయాలనేది తమ ప్రభుత్వం సంకల్పమని అన్నారు. ఈ మేరకు బ్లూప్రింట్ సిద్ధం చేశామని తెలిపారు. సినిమా రంగం ద్వారా సామాజిక సందేశాలు ఇవ్వడంతో పాటు వాణిజ్య పరంగా లబ్ధి పొందవచ్చని అన్నారు. చిత్ర పరిశ్రమ ద్వారా ఎంతోమందికి ఉపాధి కల్పించే అవకాశం ఉందని తెలిపారు. పరిశ్రమకు ఎలాంటి అవసరం వచ్చినా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ప్రత్యేకంగా చెప్పమన్నారని తెలిపారు. వారు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఉన్నందున వారి తరఫున చెబుతున్నానని అన్నారు. గద్దర్ అవార్డుల వేడుకను దిల్ రాజు ఓ బాధ్యతగా స్వీకరించారని అన్నారు.

# రేవంత్ 'తిట్ల ట్రాప్'లో పడొద్దు.. అసలు సమస్యలపై పోరాడండి

- వైఫల్యాల నుంచి దృష్టి మరల్చేందుకే రేవంత్ తిట్ల పురాణం అంటూ కేటీఆర్ ఫైర్
- ఆరు గ్యారెంటీలు, రైతు సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపు
- మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలనే ప్రధాన అజెండాగా మార్చాలని సూచన
- తెలంగాణ నీటి వాటాలను రేవంత్ పక్క రాష్ట్రాలకు ధారాదత్తం చేస్తున్నారని ఆరోపణ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని, ఆయన పన్నుతున్న 'తిట్ల ట్రాప్'లో పార్టీ శ్రేణులు చిక్కుకోవద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ప్రజల అసలు సమస్యల నుంచి చర్చను పక్కదోవ పట్టించేందుకే రేవంత్ రెడ్డి దూషణల పర్వాన్ని ఎంచుకున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు పార్టీ శ్రేణులకు, తెలంగాణ ప్రజలకు ఆయన ఒక బహిరంగ లేఖ విడుదల చేశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, సంక్షేమ పథకాల అమలు వంటి మౌలిక వసతులపై చర్చ జరగాల్సి ఉండగా, సీఎం రేవంత్ తన 'బూతు పురాణం'తో చర్చను నీరుగారుస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. కేసీఆర్‌పై చేస్తున్న దాడిని తెలంగాణ పోరాట చరిత్రపై జరుగుతున్న దాడిగా అభివర్ణించారు. "పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసి, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన శిల్పి కేసీఆర్. ఆయన ఏనాడూ బిరుదుల కోసం పాకులాడలేదు. ప్రజల సంక్షేమమే ఆయనకు అసలైన సత్కారం" అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాలేదని, ఈ నమ్మకద్రోహంపైనే మన పోరాటం ఉండాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. "ఎరువుల కోసం క్యూలైన్లలో నిలబడిన రైతుల కష్టాలు, రైతు భరోసా అందక వడ్డీ వ్యాపారుల చేతిలో నలిగిపోతున్న అన్నదాతల ఆవేదనపై ప్రభుత్వాన్ని నిలదీయండి. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు, గురుకులాల్లో విషాహారంతో చిన్నారులు పడుతున్న బాధలకు బాధ్యులెవరని గల్లా పట్టి అడగండి" అని కేటీఆర్ పిలుపునిచ్చారు. డీఏలు, పీఆర్సీ ఊసే లేక ఉద్యోగులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక వృద్ధులు పడుతున్న మనోవేదనకు బీఆర్ఎస్ గొంతుకగా నిలవాలని ఆయన సూచించారు. సింగరేణి బొగ్గు స్కామ్, విద్యుత్ కుంభకోణాల వెనుక ఉన్న అసలు దొంగలెవరో ప్రజలకు వివరించాలని కోరారు. తెలంగాణ నీటి వాటాను పక్క రాష్ట్రాలకు ధారాదత్తం చేస్తూ రేవంత్ రెడ్డి ఒక 'కోవర్టు'లా వ్యవహరిస్తూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి అసమర్థ పాలనపై మున్సిపల్ ఎన్నికల్లో ప్రశ్నలను పిడుగుల్లా కురిపించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని కేటీఆర్ తన లేఖలో కోరారు. ఇది తెలంగాణకు పట్టిన గ్రహణ కాలమని, ఈ చీకటిని తరిమికొట్టే బాధ్యత మనందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు.

# పెద్ద నాయకులు పార్టీని గాలికి వదిలేసినట్లుగా ఉంది

- బీఆర్ఎస్ నేతలపై కవిత సంచలన వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ పార్టీకి బీసీలు ఓటు వేయాలో వద్దో నిర్ణయించుకోవాలని వ్యాఖ్య
- మున్సిపల్ ఎన్నికల్లో కృష్ణార్జునులు ఎందుకు ప్రచారం చేయడం లేదని ప్రశ్న
- వాళ్లు రాష్ట్రస్థాయి నేతలు కాదా అని నిలదీత



పెద్ద నాయకులు బీఆర్ఎస్ పార్టీని గాలికి వదిలేసినట్లుగా ఉందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్‌పై, ఆ పార్టీ ముఖ్య నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బీసీల అంశంలో బీఆర్ఎస్ పార్టీ ఏనాడూ చిత్తశుద్ధితో వ్యవహరించలేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలో వద్దో బీసీలే ఆలోచించుకోవాలని వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ప్రముఖంగా కనిపించడం లేదని అన్నారు. ఆ పార్టీ నేతలు ఎవరూ కిందిస్థాయిలో క్రియాశీలకంగా లేరని విమర్శించారు. కృష్ణార్జునులు రాష్ట్రమంతా ఎందుకు పర్యటించడం లేదని ప్రశ్నించారు. వారిద్దరూ రాష్ట్రస్థాయిలో ప్రచారం చేయడం లేదంటే రాష్ట్రస్థాయి నాయకులు కానట్లే కదా అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై బీఆర్ఎస్ తన నిర్ణయాన్ని వెల్లడించాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ వేసిన మాధవరెడ్డికి ఆ పార్టీ టిక్కెట్ ఎలా కేటాయించిందని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని హితవు పలికారు. బీసీ సబ్ ప్లాన్‌కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని మాట్లాడటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. అసంబద్ధంగా మాట్లాడితే ప్రజలు ప్రశ్నిస్తారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చరిత్ర చెరిపేస్తే చెరిగిపోయేది కాదని అన్నారు. కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిడుతున్నారని అన్నారు. నేను కేసీఆర్‌కు మద్దతివ్వడం లేదని, మర్యాదపూర్వక వాతావరణం ఉండాలని తాను కోరుకుంటున్నానని అన్నారు. తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా ఆవిర్భావానికి మంచి ముహూర్తం కోసం చూస్తున్నామని కవిత వెల్లడించారు. పార్టీ ఏర్పాటు ప్రక్రియ మూడు నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉందని అన్నారు.



## విన్ లైఫ్ ఆసుపత్రి ప్రారంభించిన మంత్రి సురేఖ

**మట్టెవాడ, ఫిబ్రవరి 06 (పీపుల్స్ డైరీ):** వరంగల్ నగరంలోనూతనంగా ఏర్పాటు చేసిన విన్ లైఫ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభించారు. శివనగర్ ఆర్ఓబి జంక్షన్ ప్రాంతంలో అత్యంత ఆధునిక సదుపాయాలతో విన్ లైఫ్ ఆసుపత్రిని డైరెక్టర్లు డాక్టర్ గన్ను విజయ్ కుమార్, డాక్టర్ ఎంఎస్ రామరాజు, డాక్టర్ గటిక రంజిత్ కుమార్, డాక్టర్ వి.సాంబరాజు, డాక్టర్ బందెల రాజు ఆధ్వర్యంలో అత్యంత ఆధునిక మల్టీ స్పెషాలిటీ సేవలతో ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. డాక్టర్ల బృందం మాట్లాడుతూ ఈ ఆసుపత్రిలో 50 బెడ్స్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పిడియాట్రిక్స్, అబ్స్ట్రాట్రిక్స్, గైనకాలజీ, ఆర్థోపెడిక్, క్రిటికల్ కేర్ డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో గౌరవ అతిథులుగా డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్, లలిత ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ దోమల మల్లేశ్వర్, విబిఆర్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ వినయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలి



**నర్సింహులపేట, ఫిబ్రవరి 6 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను తక్షణం కాపాడాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బండి రమేష్, కేవీపీఎస్ జిల్లా నాయకులు మందుల యాకూబ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు పెరుగుతున్నాయని, భవిష్యత్తు తరాల అవసరాల దృష్ట్యా వాటిని సంరక్షించే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాతూరి మధు రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సురేష్, గ్రామ యువకులు కొండ్రెడ్డి కరుణాకర్ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఏవివి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌ల బహుకరణ




**మట్టెవాడ, ఫిబ్రవరి 06 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ నగరంలోని ఏవివి ఉన్నత పాఠశాల విద్యార్థులకు మూకాంబికా వరంగల్ ఫౌండేషన్ ద్వారా వరంగల్ వాస్తవ్యులు, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ వేమిశెట్టి ప్రభు కుమార్ – హిమబిందు దంపతులు పరీక్షా ప్యాడ్‌లను బహుకరించారు. ఈ సందర్భంగా ప్రభుకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ పరీక్షా ప్యాడ్‌లను ఉపయోగించుకొని పరీక్షలలో విజయం సాధించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి, విద్యా సలహాదారులు టి.వాసుదేవులు, ఏవివి విద్యా సంస్థల శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, రమేష్ కుమార్, కుక్కడపు కుసుమ, భాగ్యరేఖ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో యూరియా పంపిణీ యాప్ అమలు



**నర్సింహులపేట, ఫిబ్రవరి 6 (పీపుల్స్ డైరీ) :** మండలంలో యూరియా పంపిణీని పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్‌ను పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు వి. విజయ్ చందర్ తెలిపారు. తెలంగాణ ఆగ్రో రైతు సేవ కేంద్రం--పెద్ద నాగారం, పరమేశ్వర ఫెర్టిలైజర్స్--వంతడుపుల, భారతీ ట్రేడర్స్, మన గ్రోమోర్ సెంటర్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, ఈ--పాస్ స్టాక్ వివరాలను పరిశీలించారు. యాప్ ద్వారా రైతుల నమోదు వివరాలు ధృవీకరించి యూరియా పంపిణీ జరుగుతోందన్నారు. యాప్ వినియోగంతో కేటాయింపులు, విక్రయాలు ఆన్‌లైన్‌లో నమోదవుతుండటంతో అక్రమాలకు అవకాశం ఉండదన్నారు. రైతులు అవసరానికి మించి ఎరువులు వినియోగించవద్దని, నమోదు వివరాలతోనే యూరియా పొందాలని సూచించారు. తదనంతరం నరసింహులపేట రైతు వేదికను తనిఖీ చేసి క్రాప్ బుకింగ్ యాప్‌పై వ్యవసాయ విస్తరణ అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. వినయ్ కుమార్, ఏఈఓలు డి. మౌనిక, కే. కల్యాణి పాల్గొన్నారు.



# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల, ఫిబ్రవరి 6 (పీపుల్స్ డైరీ) :** భూపాలపల్లి నియోజకవర్గం స్థాయి క్రీడలు ఉత్సాహభరితంగా ప్రారంభించామని నియోజకవర్గ క్రీడల కన్వీనర్ కోడెపాక రఘుపతి తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గ క్రీడలను శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించి క్రీడలను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు క్రీడాకారులకు పెద్దపీట వేస్తుందని స్వయంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫుట్బాల్ మ్యాచ్ ఆడి క్రీడల గొప్పతనాన్ని చాటి చెప్పారని అన్నారు. ఈ నియోజకవర్గ క్రీడలు మట్టిలోని మాణిక్యాలైన క్రీడాకారులను వెలికితీయడానికి దోహదపడుతుందని చెప్పారు. ఈ నియోజకవర్గ క్రీడలకు కో చైర్మన్ అయిన భూపాలపల్లి ఆర్డీవో హరికృష్ణ మాట్లాడుతూ క్రీడలతోనే శారీరక మానసిక అభివృద్ధి జరుగుతుందని క్రీడాకారులు మంచిగా క్రీడలు ఆడి గ్రామానికి మండలానికి నియోజకవర్గంకి పేరు తేవాలన్నారు. జిల్లా డివైఎస్ఓ చిర్ర రఘు మాట్లాడుతూ ఈ క్రీడలతోటి చిట్యాలకు నియోజకవర్గం స్థాయిలో పేరు వస్తుందని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి ఎంపీడీవో జయశ్రీ తాసిల్దార్ ఇమామ్ బాబా షేక్ సబ్ ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మొకిరాల మధు వంశీకృష్ణ నక్క భాస్కర్ ఎస్జీఎఫ్ సెక్రటరీ ఎల్ జె పాల్ ఫిజికల్ డైరెక్టర్లు సూదం సాంబమూర్తి గట్టి గొప్పుల సురేష్ కుమార్ తమ్మనవేని రాజయ్య గుండెల్లి రాజయ్య జి విజిత కె సరిత బండి ప్రసాద్ నూకల లింగయ్య గాజర్ల శ్రీనివాస్ స్వరూపారాణి వెన్నెలప్రతాప్ ఆనంద్ శ్రీనివాస్ రెడ్డి సమ్మయ్య మమత జ్యోతి రమేష్ గంగాధర రవీందర్ తౌటమ్ నవీన్ ఎండీ రాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకోమటిపల్లి పాఠశాలకు ఫర్నిచర్ అందజేత




**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 6 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని పెద్దకోమటిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఫర్నిచర్ ను బహుకరించారు. గ్రామంలో ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ప్రభుత్వ పాఠశాల కు తొమ్మిది వేల విలువ గల గ్యాస్ కనెక్షన్ పాటు ఫర్ని చర్‌ను అందజే శారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, నాయ కులు పాఠశాలకు కొత్త గ్యాస్ కనెక్షన్ 5 కుర్చీలను బహుకరించిన పెద్దకోమటిపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం, తమ వంతు సహాయం చేసిన స్కూల్ విద్యార్థులకు పాఠశాల ప్రధానో పాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సప్పిడి ఇందిరా, ఉప సర్పంచ్ గడ్డం రమేష్ గౌడ్, వార్డ్ మెంబర్స్ మెరుగు సురేష్ గౌడ్, మంద దశరథం, దర్శనాల కోమల, దుంద్ర సుమలత, అప్పం రజిత, గద్దల షామిలి, పంచాయతీ కార్యదర్శి ఇంద్రసేన, వివో అధ్యక్షురాలు మెరుగు శారద, పాఠశాల ప్రధానోపాధ్యా యుడు బోగి రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ అనితారెడ్డికి బెస్ట్ కన్స్యూమర్ లీడర్ అవార్డు




**మట్టెవాడ, ఫిబ్రవరి 06 (పీపుల్స్ డైరీ) :** వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్, సివిల్ సప్లయ్ డిపార్ట్మెంట్ విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్ డాక్టర్ కరుకాల అనితారెడ్డి బెస్ట్ కన్స్యూమర్ లీడర్ సర్టిఫికెట్ అవార్డు అందుకు న్నారు. వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ రామానుజస్వామి ఈఅవార్డును అందచేశారు ఈ సందర్భంగా డాక్టర్ అనితారెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం అంటే మోసాలను తగ్గించడమేనని అన్నారు. సమాజ సేవ చేయడానికి తాను ఎప్పుడు సిద్ధమేనని, అది తన బాధ్యత అన్నారు. నాణ్యత, సరయిన ధరకు వస్తువుల ను పొందడం మన హక్కు అని ప్రతి ఒక్కరూ తమ హక్కును వినియోగించుకోవాలంటే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అనితారెడ్డి సూచించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నాయకులు



**చిట్యాల, ఫిబ్రవరి 6 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రానికి చెందిన బుర్ర రాజ్ కుమార్ అనూష దంపతుల కూతురు హన్విక కర్ణ వేదన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మొకిరాల మధువంశీ కృష్ణ నాయకులతో కలిసి శుక్రవారం హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిలుకల రాయకొమురు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య బీసీ సెల్ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ చిట్యాల టౌన్ అధ్యక్షులు గంగాధరి రవీందర్ దబ్బెట రవి 12వార్డ్ మెంబర్ శనిగరపు మొగిలి ఆరేపల్లి నరసింహారాములు బుర్ర రాములు బుర్ర నాగరాజు కట్టగాని నవీన్ సోషల్ మీడియా మండల ఇన్చార్జి ఉయ్యాల రమేష్ గౌడ్ బండి రాజు అల్లం రాజు బుర్ర మల్లేష్ పాల్గొన్నారు.

## భూపాలపల్లి గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి



**చిట్యాల, ఫిబ్రవరి 6 (పీపుల్స్ డైరీ) :** ఈనెల 11న జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో భూపాలపల్లి మున్సిపాలిటీలోని 30 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక కౌన్సిలర్లను గెలుచుకుని మునిసిపాలిటీలో భూపాలపల్లి గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రాజ్ మహ్మద్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ 8వ తేదీన భూపాలపల్లి జిల్లా పర్యటనకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు జిల్లా నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. మొదటినుండి కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలను కల్పిస్తూ మైనార్టీ ప్రజలకు పక్షపాతిగా ఉందని ముస్లిం మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని సీఎం సభను విజయవంతం చేయాలన్నారు.

## 12న జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయాలి

### జిల్లా కార్యదర్శి మల్లేష్



**చిట్యాల, ఫిబ్రవరి 6 (పీపుల్స్ డైరీ) :** ఈనెల 12వ జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి కన్నూరి డానియెల్ అన్నారు. ఈ సందర్భంగా వారు టేకుమట్ల మండల కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరించిన అనంతరం మాట్లాడు తూ దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 12వ తేదీన జరగబోయే జాతీయ సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన 4లేబర్ కోడ్స్ రద్దు చేస్తూ కార్మికులు పోరాడి సాధించుకు న్న 29 చట్టాలను కొనసాగించాలని 8 గంటల పని విధా నం అమలు చేయాలని ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ జిబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని జాతీయ విత్తన చట్టం విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం కార్మికుల ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ మండల కార్యదర్శి అంబాల ఆశ్వథామ మచ్చ రాజయ్య మారపెల్లి కొముర య్య రామ్ కుమారస్వామి రాం వర్ధన్ తిప్పనవేని యుగేందర్ సముద్రాల సరోత్తమ్ ఎలుకటి జంపయ్య ఎలుకటి కుమార్ జీడీ ఈశ్వర్ మల్లా రెడ్డి కనుమల్ల సారయ్య,ఇచ్చాంతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అతిథులకు మాజీ ఎంపీటీసీ సన్మానం



**చిట్యాల, ఫిబ్రవరి 6 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన నియోజకవర్గస్థాయి సీఎం కప్ క్రీడలకు ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ఉమ్మడి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ చైర్మన్ వరద రాజేశ్వరరావుకు మండల కేంద్రం మాజీ ఎంపీటీసీ దబ్బేట అనిల్ శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**మట్టెవాడ, ఫిబ్రవరి 06 (పీపుల్స్ డైరీ):** ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో వరంగల్ ఓంకార్ భవన్లో శుక్రవారం జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్.టియు రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఏఐటియుసి వరంగల్ జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, సిఐటియు జిల్లా కార్యదర్శి అరూరి కుమార్, ఏఐసిసిటియు జిల్లా కార్యదర్శి అక్కనపల్లి యాదగిరిల నాయకత్వంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ల పిలుపులో భాగంగా ఫిబ్రవరి 12న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌లో రద్దు చేయాలని, విబిజి రాంజీ గ్రామీణ ఉపాధి హామీ నూతన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. గత 100 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చి భారతదేశంలో ఉన్న నాలుగున్నర కోట్ల కార్మిక వర్గాన్ని నూతన బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లిందని కార్పొరేట్ల పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం వారి సొంత లాభాల కోసం నాలుగు లేబర్ కోడులను అమలుకు తెస్తున్నారు. 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారు, సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తున్నది కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్‌ను కఠినతరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు బిజెపి ప్రభుత్వం బరితెగించిందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులన్నిటిని కాలరాస్తూ కార్మికులుగా గుర్తించకుండా వెట్టిచాకిరి చేసే విధంగా ప్రయత్నం సాగుతుందన్నారు. నాలుగు లేబర్ కోడులను తిప్పికొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మిక వర్గానికి చాలా అవసరం ఉందన్నారు. కోడ్స్ అమలు జరిగితే కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్, పని భద్రత, ఎనిమిది గంటల పని దినాలు, సంఘం పెట్టుకునే హక్కు యాజమాన్యాల దయాదాక్షిణ్యాలతో పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి మరణ శాసనంగా ఏర్పడుతుందని వారన్నారు. బిజెపి కార్మిక వ్యతిరేకమైన దుర్మార్గమైన ఆలోచనలను తిప్పికొట్టా లంటే ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో వరంగల్ జిల్లా కార్మిక వర్గం పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని రామస్వామి పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ఐఎఫ్.టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు సుంచు జగదీశ్వర్, సిఐటియు జిల్లా నాయకులు జన్ను ప్రకాష్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు జాన్ పాల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా ఉపాధ్యక్షులు మాలోతు సాగర్, ఎగ్గని మల్లికార్జున్, ఎండి.మహబూబ్ పాషా, తాటికాయల రత్నం, బావ్ రామస్వామి, అడుప యాదగిరి, మాలి ప్రభాకర్, నరసయ్య, రవి, సింగారపు కృష్ణ, నామిళ్ళ కుమారస్వామి, ఆరెల్లి బాబు, రఘుపతి, బన్న నరసింహ, శ్యామ్, బి.రాములు, యాకూబ్, చిరంజీవి, ప్రమోద్, సతీష్, మధుసూదనాచారి, అశోక్, మైదాము, ఆరోగ్యం పాల్గొన్నారు.



# సింథటిక్ రన్నింగ్ ట్రాక్ పనులు గడువులోగా పూర్తి చేయాలి





**సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడా సౌకర్యాలను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

**సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు, నిర్వహణకు పక్కా ప్రణాళిక**

**ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలోని టేబుల్ టెన్నిస్ హాల్ ను పరిశీలించి, సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మాణ పనులను తనిఖీ చేసిన కలెక్టర్**

**ఖమ్మం, ఫిబ్రవరి 06 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం జిల్లాను క్రీడారంగం నందు ముందంజలో నిలిపేందుకు సర్దార్ పటేల్ స్టేడియంలో ఏర్పాటవుతున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్, వివిధ రకాల క్రీడ వసతులను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో 8 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటుచేస్తున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు. మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, నగర మేయర్ పునుకొల్లు నీరజ లతో కలిసి స్టేడియంలో 50 లక్షలతో వ్యయంతో నూతనంగా నిర్మించిన టేబుల్ టెన్నిస్ హాల్ ను సందర్శించి, సమకూర్చిన క్రీడా సౌకర్యాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునికంగా ఏర్పాటు చేస్తున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ను క్షేత్రస్థాయిలో తిరుగుతూ పనుల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, కలెక్టర్ పలు సూచనలు చేశారు. ట్రాక్ లెవెల్ ఫెన్సింగ్, బాండింగ్, లైన్ మార్కింగ్, ఐఎస్ఓ నిబంధనల ప్రకారం పనులు, వర్షపు నీరు నిల్వ ఉండకుండా వన్ సైడ్ కార్బోచాంబర్స్, సరిపడా వెలుతురు ఉండే విధంగా హైమాస్ లైట్లు అమర్చాలని, స్టేడియంలో పచ్చదనం పెంచేందుకు విస్తరించి పెరిగే పోగాడ మొక్కలను నాటాలని, స్టేడియం చెక్కు చెదరకుండా నిర్మాణ పనులు ఎక్కడా నాణ్యత లోపాలు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ...యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియాన్ని ఆధునిక క్రీడా వసతులతో సమగ్రంగా అభివృద్ధి చేసి, జిల్లాను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ పూర్తైతే జిల్లాలోని క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు మరింత మెరుగు పడుతాయని అన్నారు. స్టేడియంలో అందుబాటులో ఉన్న టేబుల్ టెన్నిస్ హాల్, రన్నింగ్ ట్రాక్, ఇతర క్రీడా సదుపాయాలను యువత, విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. నిర్మాణంతో పాటు నిర్వహణ కూడా కీలకమని పేర్కొంటూ, సింథటిక్ ట్రాక్ నిర్వహణకు పక్కా ప్రణాళిక రూపొందించి దీర్ఘకాలం క్రీడాకారులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, ఖమ్మం యువత క్రీడా రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా అన్ని విధాలా సహకారం అందిస్తామని, భవిష్యత్తులో జిల్లా నుంచి మంచి క్రీడాకారులు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో క్రీడలు మరింత పెరగాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం సైతం క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తూ అనేక మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నమని, గ్రామీణ ప్రాంతాల నుంచి నైపుణ్యం గల క్రీడాకారులు బయటకు రావాలని ఆకాంక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియం అభివృద్ధికి ఎటువంటి అవసరాలు ఉన్న తమ దృష్టికి తీసుకుని రావాలని అధికారులకు సూచించారు. ఖమ్మం నగరంలో క్రీడల అభివృద్ధికి తమ వంతు కృషి చిత్తశుద్ధితో చేస్తామని అన్నారు. క్రీడల ద్వారా జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్చుకోవచ్చని, స్వీయ నియంత్రణ, టీం స్పిరిట్, ఓటమి నుంచి కోలుకొని విజయం వైపు కొనసాగడం వంటి అనేక మంచి గుణాలు నేర్పిస్తుందని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని కలెక్టర్ అన్నారు. ప్రజల ఆర్థిక అభివృద్ధితో పాటు వారి మానసిక ఉల్లాసం, శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను మన జిల్లాలో ప్రోత్సహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, మున్సిపల్ ఎస్ఈ రంజిత్, ఈఈ కృష్ణలాల్, డిఈ నవీన్, మునిసిపల్ ఉద్యానవన అధికారిణి రాధిక, క్రీడాకారులు, కోచ్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి: కలెక్టర్



**ఖమ్మం, ఫిబ్రవరి 6 (పీపుల్స్ డైరీ) :** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మోగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్ట్ ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. చుట్టూ ప్రహారీ గోడ నిర్మాణం, ఎఫ్ఎల్సి చేపట్టుటకు కావాల్సిన కావాల్సిన భవన నిర్మాణం గురించి అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఎన్నికల డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఇ లలిత, అధికారులు తదితరులు ఉన్నారు.

## పీహెచ్‌సీని సందర్శించిన డిఎంఅండ్‌హెచ్ఓ



**ఏన్కూర్, ఫిబ్రవరి 6 (పీపుల్స్ డైరీ) :** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనాలకోట రామారావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ బాబు శుక్రవారం ఏన్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోగులకు అందే వైద్య సేవలు మరియు వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించినారు. అదేవిధంగా ఫార్మసీ, ల్యాబ్ రికార్డులను పరిశీలించి అన్ని టెస్టులు కూడా రోగులకు అందే విధంగా ఉండాల ని సూచించారు. ఎన్‌సీడి స్క్రీనింగ్‌ను ఈనెల చివరి వరకు పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిదంగా ఎంపీడీవో భాగ్యశ్రీ, ఎంపీ ఓ జీవీఎస్ నారాయణ కలిసి మండలంలోని పారిశుద్ధ్య కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఏన్కూరు ఆరోగ్య ఉపకేంద్రమును సందర్శించి మెయిన్ రోడ్డు ప్రక్కన ఉన్న డ్రైనేజ్ వ్యవస్థ బ్లాక్ కావడంతో దానిని పూర్తిగా తొలగించి తగిన చర్యలు తీసుకొని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ఎంపీడీవోకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ భూక్య రాములు డాక్టర్ సాయి లాస్య , ల్యాబ్ టెక్నీషియన్ రమణ , హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్, పిహెచ్ఎన్ పుణ్యవతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం : కలెక్టర్

**ఖమ్మం, ఫిబ్రవరి 06 (పీపుల్స్ డైరీ) :** సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కరకగూడెం పీహెచ్‌సీలో జిల్లా వైద్యాధికారి తనిఖీ





**కరకగూడెం, ఫిబ్రవరి 06(పీపుల్స్ డైరీ) :** కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని పలు విభాగాలను ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలపై అరా తీశారు. అనంతరం డాక్టర్స్ రిజిస్టర్ పరిశీలించారు. సూపెర్వైసోర్‌లకు సాధారణ ప్రసవలు అయ్యేలా అవగాహనా కల్పించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు మెరుగైన వైద్య అందించాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ కారం మధు, తేజ, సూపర్వైజర్స్ , ల్యాబ్ అసిస్టెంట్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పినపాక ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా కొంపెల్లి సంతోష్...

### ఉపాధ్యక్షులుగా గొడిశాల యోగి - ప్రధాన కార్యదర్శిగా గుడి కందుల రాజశేఖర్



**పినపాక, ఫిబ్రవరి 06(పీపుల్స్ డైరీ) :** సత్యమేవ జయతే పినపాక ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ నెంబర్ 65/ 22 నూతన కమిటీని 16 మంది సభ్యులతో శుక్రవారం రాళ్లవాగు పెద్దమ్మ గుడి వద్ద ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షులుగా కొంపెల్లి సంతోష్, ఉపాధ్యక్షులుగా గొడిశాల యోగి, ప్రధాన కార్యదర్శిగా గుడికందుల రాజశేఖర్ , కోశాధికారిగా గాదుదుల దిలీప్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా నిట్ట వెంకటేశ్వర్లు,గౌరవ సలహాదారుగా నిమ్మ లింగారెడ్డి, సంస్కృతిక క్రీడా విభాగం బోడ లక్ష్మణరావు, సహాయ కార్యదర్శిగా రేసు కోటేశ్వరరావు, సలహాదారులుగా కొంపెల్లి మల్లేష్, నాగేష్ కొంపెల్లి, సభ్యులుగా , గుమాస్ వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీనివాసరావు, తోకల శంకర్, మహమ్మద్ రియాజ్, వీరముష్టి ఉదయ్ కుమార్, అండం యాకన్నలతో కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా న్యాయ సలహాదారులుగా గౌరవ ప్రముఖ న్యాయవాది కర్నే రవి, బిల్లా నాగేంద్రబాబు, శ్రీరామ్ బృహస్పతి, కర్నే బాబు, సుధీర్ బాబు, పాల్గొన్నారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్ మాట్లాడుతూ పాత్రికేయులందరికీ న్యాయం చేకూరి విధంగా కృషిచేస్తానని , పినపాక పాత్రికేయులందరికీ, గౌరవ శాసనసభ్యులు పాయం యంవెంకటేశ్వర్లు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అన్నారు. మండలంలో ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకు రావాలని ప్రజా సమస్య ను అధికారులకు చేర వేయడంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ముందుంటుందని తెలిపారు.



## ఘనంగా మేడ పుట్టినరోజు



**ఏన్కూరు, ఫిబ్రవరి 6 (పీపుల్స్ డైరీ) :** రైతుబంధుమండల మాజీ కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మేడ ధర్మారావు పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ కలసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. మేడ ధర్మారావుకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, తాళ్లూరి నవీన్, వీరు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చీన్య తండాలో ఉపాధి పనులు ప్రారంభం

**ఇనుగుర్తి ఫిబ్రవరి 06 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని చీన్య తండాలో ఉపాధి హామీ పనులను గురువారం గ్రామ సర్పంచ్ జాటోత్ హరిచంద్ అధికారికంగా ప్రారంభించారు. గ్రామంలోని కూలీలకు స్థానికంగానే ఉపాధి కల్పించే లక్ష్యంతో ఈ పనులను చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద అర్హులైన కూలీలందరికీ పనులు కల్పించడం జరుగుతుందని, ప్రతి కూలీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పని ప్రదేశంలో కూలీలకు అవసరమైన కనీస సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని, కూలీలు నిబంధనల ప్రకారం పని చేసి ప్రభుత్వం అందించే వేతనాన్ని పొందాలని సూచించారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కూలీలకు ఇబ్బందులు కలగకుండా పనుల నిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేట్లు, ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామస్తులు, కూలీలు పాల్గొన్నారు.



# సీఎం సభ హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు





**గణపురం, ఫిబ్రవరి 06 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం నిర్వహిస్తున్న ముఖ్య మంత్రి సభకు సంబంధించి ఏర్పాటు చేస్తున్న హెలిపాడ్ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకేర్త్ పరిశీలించారు. ఈ సందర్భంగా హెలిపాడ్ పరిసర ప్రాంతాల భద్రత, వాహనాల పార్కింగ్ సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు, అగ్నిమాపక చర్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమన్వయంతో చేపట్టాలని, భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఎస్పీ సంకీర్త్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి సీఎం సభకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే

**గణపురం, ఫిబ్రవరి 06 (పీపుల్స్ డైరీ) :** మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం భూపాలపల్లికి రానున్నారని, వారి పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోరారు. శుక్రవారం మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రామప్ప కాలనీకి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న సభా స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సభా వేదిక ఏర్పాటు,హెలీ ప్యాడ్, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాటు పనులను వారు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, మాజీ సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సూరినేని సంపత్ రావు, తోట కుమార్, దారకొండ నాగరాజు, వేముల వంశీ, 9వ వార్డు సభ్యులు తీగల శ్రీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com